RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 02 పేజీలు: 12 సోమవారం 16 జూన్ 2025

# ఎన్నికలకు సిద్ధం అవ్వండి




ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తాజాగా కీలక ప్రకటన చేశారు.మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయన్నారు. ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.లోకల్ బాడీ ఎన్నికలు రాబోతున్న నేపత్యంలో%ా% గ్రామాల్లో నాయకుల మధ్య సఖ్యత ఉండాలని సూచించారు. నాయకులు ఎవరైనా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వండి.ఎన్నికలకు రావడానికి 15 రోజుల గడువు మాత్రమే ఉంది కాబట్టిమీ మీ గ్రామాల్లో చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం అవ్వండి. రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుంది..వారం రోజుల్లో 'రైతు భరోసా', సన్నాలకు బోనస్సు రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నేతలదేనని చెప్పారు. అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# ఉత్తరాఖండ్‌లో కుప్పకూలిన హెలికాప్టర్

ప్రజా గొంతుక డెస్క్ ఉత్తరాఖండ్‌లోని గౌరీకుండ్‌లో హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. ఆర్యన్ ఏవియేషన్‌కు చెందిన హెలికాప్టర్ గుప్తకాశీ నుంచి కేదార్‌నాథ్‌కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.



# ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన..

ప్రజా గొంతుక డెస్క్ తాజాగా మరో సంచలన ఒప్పందం చేసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధనా సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర



కుదుర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన 6 ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇకనుంచి అధునాతన ఎడ్ టెక్ సదుపాయాలు అందనున్నాయి.రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో ప్రమాణాలు పెంచాలన్న సీఎం రేవంత్ నిర్ణయం మేరకు ఆయా సంస్థలు

ప్రభుత్వం విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్న వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నాయి.

# స్మార్ట్ సిటీ పేరుతో 70 వేలమందికి కుచ్చుటోపీ

ప్రజా గొంతుక డెస్క్ రాజస్థాన్ కు చెందిన సుభాష్ బిజరాణీ, రణవీర్ బిజరాణి స్మార్ట్ సిటీ పేరు చెప్పి, దాదాపు 70 వేలమందిని, వారి బంధువులను మోసంచేసి, దాదాపు రూ,2,676రాజస్థాన్ లోని సికార్ జిల్లాకుచెందిన ఈ ఇద్దరు అన్నదమ్ములు నెక్సా ఎవర్ గ్రీన్ అనే కంపెనీని పెట్టి, గుజరాత్ లోని ధోలేరా స్మార్ట్ సిటీలో ఇళ్ల స్థలాలను కొంటే, పెద్దఎత్తున లాభం వస్తుందని ఆశపెట్టి వేలాది మంది పెట్టుబడిదారులను మోసం చేశారు. ధోలేరా స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు సంబంధించి అందమైన భవంతుల చిత్రాలు చూపి కలల ప్రపంచంలో విహరింపజేసి మోసం చేశారని పెట్టుబడిదారులు ఆరోపిస్తున్నారు. కోట్లు చెల్లించిన వారంతా ఇప్పుడు లబోదిబోమంటున్నారు.




# అన్ని వర్గాల కోసం ఎమ్మార్పీఎస్ పోరాటం



ప్రజా గొంతుక డెస్క్ ఎమార్పీఎస్ సుదీర్ఘ పోరాటంలో అన్ని వర్గాల కోసం పోరాటం చేసిందని, ఎన్నో వర్గాలకు, పేదవారికి ఎన్నో పథకాలు వచ్చేలా కృషి చేశామని వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మందకృష్ణ మాదిగ అన్నారు.

# బీజేపీలోకి చిరంజీవి..

ప్రజా గొంతుక డెస్క్ బీజేపీలోకి ఎవరైనా వస్తారంటే పిలిచేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, నా మాట కాదనకుండా పిలవగానే చిరంజీవి వస్తారని బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన మనసులో మాట బయటపెట్టారు.





# ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం

ప్రజా గొంతుక డెస్క్ తల్లికి వందనం' సూపర్ సక్సెస్ అవ్వడం చూసి జగన్ కడుపు మంట మూడింతలైందని మంత్రి లోకేశ్ సెటైర్లు వేశార్లు. ఒకే ఆధార్ తో వందల మంది లబ్ధిదారులంటూ వస్తున్న వార్తలపై ఆయన క్లారిటీ ఇచ్చారు.మాది ప్రజా ప్రభుత్వం తప్పు చెయ్యం' అంటూ ట్వీట్ చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం16 జూన్ 2025

# గడ్డన్న గారి మోహన్ జన్మదిన శుభాకాంక్షలు..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 15 ( ప్రజా గొంతుక ):



జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండల్ పరిధిలోని ఉపేర్ గ్రామానికి చెందిన గడ్డన్న గారి మోహన్ కానిస్టేబుల్ నేడు జన్మదిన వేడుకలు.. అలాగే గ్రామ ప్రజలు,మండల ప్రజలు, జిల్లా ప్రజలు,జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్,అందరి సమక్షంలో ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ..ఆయన ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని, మరియు ఇటువంటి జన్మదిన వేడుకలు ఇంకా ఎన్నో జరుపుకోవాలని ఆ దేవుని మనసారా కోరారు.

# ఫలించిన కష్టం బొల్లారం పోచమ్మబస్తీలో 25 ఏళ్ల తర్వాత మొట్ట మొదటిసారిగా రోడ్డు శాంక్షన్ జరిగినది

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 15





గత పాలకుల కక్షాలతో అభివృద్ధి శూన్యం ఇమ్రాన్ పోరాటం కృషి పట్టుదల ఫలితం ఈనాడు లభించింది ఇమ్రాన్ మాట్లాడుతూ కష్టపడితే ఏదైనా సాధించవచ్చు నాయకులకు తొత్తుగా బానిసలుగా ఉంటే బతుకులు శూన్యమైతయని తెలియజేశారు నాకు సహకరించిన బొల్లారం కాంగ్రెస్ నాయకులకు నియోజకవర్గం ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ప్రజలకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నాను

# మరో అనాధకు ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గౌరవపూర్వకంగా అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 15



అమీన్పూర్ మండలం బీరంగూడలోని ఎంపీపీఎస్ స్కూల్ సమీపంలోని టిఫిన్ సెంటర్ వద్ద ఓ గుర్తుతెలియని వ్యక్తి ఆకస్మాత్తుగా కింద పడిపోయారు అక్కడ ఉన్న స్థానికులు వెంటనే స్పందించి ఆయన్ను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధృవీకరించారు పోలీసులు అన్ని మార్గాల ద్వారా ఆ వ్యక్తి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించినా అతని ఆచూకీ లభించలేదు కుటుంబ సభ్యులు లేకపోవడంతో చివరిసారి గౌరవంగా వీడ్కోలు చెప్పే బాధ్యతను ఎం డి ఆర్ ఫౌండేషన్ తన భుజాలపై వేసుకుంది మానవత్వం శాశ్వతం ఎం డి ఆర్ ఫౌండేషన్ సేవా బాధ్యత ప్రశంసనీయం

# అంశం: నాన్నకు ప్రేమతో

రచన :- మండికారి బాలాజీ అడ్వకేట్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

జన్మనిచ్చి ఎత్తుకొని ముద్దాడి
మరిపించి మురిపించి
బుడిబుడి అడుగులు నడిపించి
భుజాలపైమోసి లోకాన్ని చూపించేది నాన్న.
బిడ్డలకోసం తపియించి
తన రక్తాన్ని చెమటగతీసి
అహరహము శ్రమియించి
తను పస్తులుండి బిడ్డల కడుపునింపేది నాన్న.
శిలను శిల్ప%శీ%గా మార్చి
ప్రేమానురాగాలను పంచి
కుటుంబ బరువును బాధ్యతనుకుని
కంటిముందు కనిపించే దైవమే నాన్న.

గుండెలో బడబాగ్నిని దాచుకొని
పైకి చల్లగా కనిపి%శీ%చి
బిడ్డల ఉన్నతికై బాటలు పరచి
త్యాగానికి మరో రూపమై నిలిచేది నాన్న.

మరి ఈ నాన్నకు ప్రేమతో ఏమిద్దాం..
తన నమ్మకాన్ని నిలబెట్టి
సమాజం తనను గౌరవించేలా చేసి
కట్టె కాలే వరకు కంటికి రెప్పోలె కాచి
బతికినన్నాళ్లు తనకంట కన్నీరు రాకు%శీ%డచూసి
చివరి మజిలీని సంతోషంగ సాగనంపి
ప్రేమతో గుండెలో నాన్నకో గుడికడదాం
నా నిజమైన హీరో నాన్నేనని తెలుపుదాం





# ఉచిత వైద్య సేవ..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వేద నగర్ లో ఉన్న దయానంద విద్యా సమితి నందు ఉచిత వైద్య సేవ కార్యక్రమం నిర్వహించారు. తలమర్ల మోహన్ రెడ్డి యూఎస్ఏ పాఠశాల కార్యదర్శి బండ్ల నాగేశ్వర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఉచిత వైద్య సేవ అందిస్తున్నట్లు దయనంద సమితి వారు తెలిపారు. నేడు డాక్టర్ దామ వంశీ, ఎంబీబీఎస్ డి ఎన్ వి జనరల్ మెడిసిన్స్ డాక్టర్ పి మానసవీణ ఎంపీపీ ఎస్ ఎం ఎస్ ఈ ఎన్ టి , వైద్య సేవలు అందించారు .ప్రతి ఒక్కరికి బీపీ .షుగర్ , టెస్టు చేసి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. దాదాపు120 మందికి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు ఇచ్చారు. వర్షాకాలం రాబోతుంది కాబట్టి ప్రజలు చేతులు బాగా శుభ్రంగా కడుక్కొని ,ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచి, దోమలు రాకుండా శుభ్రత పాటించి , సీజనల్ వ్యాధులకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ దామ వంశీ తెలిపారు.ఈ కార్యక్రమంలో బండ్ల నాగేశ్వర్ రెడ్డి దయానంద విద్యాసమితి కార్యదర్శ, పుట్టా శ్రీనివాస్ ఆర్య కరస్పాండెంట్, హరినాథ్ రెడ్డి ప్రిన్సిపాల్, మనోజ్ దోత్రే సమన్వయకర్త, రామచంద్ర సఫారీ, జేరుబండి వినయ్ ఫార్మాసిస్ట్, పబ్బతి సుధాకర్, నరేంద్ర గణప తదితరులు పాల్గొన్నారు.





# మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ సన్మానం విజయవంతం చేయాలన్న వికలాంగుల హక్కుల సమితి పిలుపు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

పద్మశ్రీ అవార్డు అందుకున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు సన్మాన కార్యక్రమాన్ని ఈ నెల 19వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి మహిళా అధ్యక్షురాలు ఎన్. తిరుపతమ్మ వికలాంగులకు పిలుపునిచ్చారు. తెలంగాణ భవనంలో వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో మందకృష్ణ మాదిగకి సేవలను గౌరవించనున్నారు. ఈ సందర్భంగా తిరుపతమ్మ మాట్లాడుతూ, "రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో మాత్రమే వికలాంగుల సమస్యలపై మాట్లాడుతున్నాయి. ఓట్లు వచ్చిన తరువాత మాత్రం ఎవ్వరూ పట్టించుకోవడం లేదు," అని విమర్శించారు.ఆమె ప్రభుత్వాన్ని ఉద్దేశించి పలు డిమాండ్లు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6000 రూపాయల వికలాంగుల పింఛను ఇస్తామని హామీ ఇచ్చినా, 18 నెలలైన ఇప్పటికీ అమలు చేయలేదని తెలిపారు.తిరుపతమ్మ ఉద్ఘాటించిన ప్రధాన డిమాండ్లు,ప్రతి వికలాంగునికి అంత్యోదయ కార్డు ఇవ్వాలి. వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.వికలాంగుల కోసం ప్రత్యేక శాఖ ఏర్పాటు చేయాలి.ఐదు శాతం రిజర్వేషన్ ప్రకారం ఇళ్లను కేటాయించాలి. వీల్ చైర్లు, మోటార్ స్కూటీలు, సంక కర్రలు పంపిణీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సాంస్కృతిక విభాగానికి చెందిన నాగమ్మ, నాగర్‌కర్నూల్ జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకుడు నాగార్జున, వికలాంగులు నిరంజన్, రమేష్ రెడ్డి, మల్లేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలను కేటాయించాలి.....యూనియన్ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్: 15



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలను కేటాయించాలనీ కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో మాజీ సీఎల్పీ లీడర్ కుందూరు జానారెడ్డి ని నాగార్జునసాగర్ లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసిన జర్నలిస్టులు.



# సూరారంలో విశ్వకర్మ భగవాన్ విగ్రహావిష్కరణ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 – సూరారం కాలనీ డివిజన్ సూరారం గ్రామంలోని విశ్వకర్మ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన విరాట్ విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....విశ్వకర్మ ప్రాచీన శిల్పకళకు ఆధ్యుడని అన్నారు.ప్రతీ సంవత్సరం విశ్వకర్మ జయంతి కుత్బుల్లాపూర్ లో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి,విశ్వకర్మ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం, పోచమ్మ దేవాలయం చైర్మన్ ఎస్.జీవన్ రెడ్డి, శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులు పి.కృష్ణమాచారి, కార్యనిర్వహక అధ్యక్షులు కమ్మరి లక్ష్మణా చారి, సమ్మి రెడ్డి, వాసుగుప్త, పెంటాచారి, సోమచారి,రామాచారి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కనకచారి, కస్తూరి బాల్ రాజ్, కమలాకర్, ఏవీ శేషా చారి, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.

# పల్లా రాజేశ్వర్ రెడ్డి సార్ త్వరగా కోలుకోవాలని నల్ల పోషమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు,

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి 15జూన్ 2025



న్యూస్ టుడే హైదరాబాద్,ఎర్రవల్లి కెసిఆర్ వవ్యసాయ క్షేత్రంలో గాయపడి సోమజిగూడలోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న జనగామ %మీూా% పల్లా రాజేశ్వర్ రెడ్డి సార్ త్వరగా కోలుకోవాలని నల్ల పోషమ్మ ఆలయంలో నాయకులు 101 కొబ్బరికాయలు కొట్టి,ముడుపులు కట్టి,ప్రతేక పూజలు చేసారు,,ఈ కార్యక్రమంలో తరిగొప్పుల బిఆర్ఎస్ పార్టీ పార్టీ అధ్యక్షులు పింగిలి జగన్మోహన్ రెడ్డి,చిలువేరు లింగం,హరిత సుదర్శన్,పద్మజా వెంకట్ రెడ్డి,జుమ్లాల్ నాయక్,అంకం శ్రీను,బుస యాదయ్య,నేతుల సత్తయ్య,తాళ్లపెల్లి పోషయ్య,తాళ్లపెల్లి రాజేశ్వర్ గౌడ్,వంగపల్లి రామరాజులు,సుంకరి రాజయ్య,బత్తిని సురేందర్,ఇరుమాళ్ళ రాజయ్య,సుంకరి సారయ్య,కుర్రే మల్లయ్య,మాలి జాలం,సభవట్ రాజు,పొగాకుల రవి,రమేష్, హన్మంత్,ముండవర్ తిరుపతి,ఇరుమాళ్ళ బాపూరాజు,అనంతరం సుధాకర్, కంభం సంపత్,మర్రి కుమార్తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు అంకం రాజారాంతరిగొప్పుల మండలం సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్ పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రతినిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానన్న మాజీ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన రోజువారి కార్యాచరణంలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు..అనంతరం ప్రజల నుండి వచ్చిన ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక చొరవతో జోఫ్లో కంపెనీ కార్మికుల పలు సమస్యలు పరిష్కారమైన సందర్భంగా జోఫ్లో యూనియన్ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ...సన్న బియ్యం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు,రాజీవ్ యువ వికాస్ పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.పేదల ఆకలి తీర్చే ఏకైక ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వం మాత్రమేనని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రజల అభివృద్ధి, ప్రజల సంక్షేమనికి పెద్దపీత వేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ సీనియర్ సిటిజన్స్ వేధింపుల నివారణ దినోత్సవ ర్యాలీ.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 15 జూన్ 2025.




ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో వృద్ధులను వేధించుట, నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది. ఈ విషయాలను ఇతరులతో చెప్పుకోలేక కాలం గడుపుతున్నారు, ఈ పరిస్థితి తీవ్రతను గుర్తించి అనేక సామాజిక సంస్థలు, కార్యకర్తలు ఆలోచించి ప్రతి సంవత్సరం జూన్ 15న "ప్రపంచ వయోవృద్ధుల వేధింపుల నివారణ అవగాహన దినం" పాటించాలని నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు చెన్నారావుపేట మండల కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో నినాదాలు చేస్తూ, సంఘ అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ములుక సాంబయ్య, కవి కోశాధికారి వరంగంటి కుమారస్వామి, మరియు జున్నుతుల రామిరెడ్డి, తాళ్లపెల్లి కొమ్మలు, గట్ల కృష్ణ, ముత్యం సాంబయ్య,పత్తి అనంతరెడ్డి, డాక్టర్ నరసింహారావు, సిద్ధ కుమార స్వామి, మరియు సంఘ సభ్యులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను19 డివిజన్లో ప్రారంభించిన మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి రవి.

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి 15 జూన్ 2025





డివిజన్ నంబర్ 19లో ప్రారంభమైన డ్రైనేజీ పనులను పర్యవేక్షించి పనులను మొదలు పెట్టిన మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ గారికి, సంబంధిత అధికారులకు మరియు మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంగతుర్తి రవి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగా చారి,పాలడుగు విజయేందర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ లింగస్వామి కాలనీవాసులు బొబ్బల ఆంజనేయులు, సర్వేష్,కుమార్ యాదవ్, మద్దూరు చంద్రశేఖర్, అలీ సోజు సంపత్, యోగేశ్వర్, ఏ. స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దాత ,ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ దొడ్డమోహన్ రావు గారి మరణం పట్ల చింతిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 15 జూన్ 2025.



తను పుట్టి పెరిగిన నర్సంపేట ప్రాంత అభివృద్ధికోసం మరియు సేవా కార్యక్రమాల కోసం తన దాతృత్వాన్ని చాటుకున్న గొప్ప మానవతావాది. తన స్వగ్రామం చెన్నా రావుపేట మండలంలోని లింగగిరి గ్రామంలో చెన్నకేశవస్వామి ఆలయాన్ని పునర్నిర్మించి, గుట్ట చుట్టూ భక్తుల కోసం అనేక మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయడమైనది. పేదల వివాహానికై కళ్యాణ మండపం నిర్మించారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామ అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందించారు. రాష్ట్రంలోని మొదటిసారిగా కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమానికి మొదటి దాతగా లింగగిరి గ్రామంలో చెరువులను అభివృద్ధి చేశారు. నర్సంపేట పట్టణంలోని జిల్లా హాస్పిటల్ మరియు మెడికల్ కళాశాల నిర్మాణానికి దాతగా 20 ఎకరాల స్థలాన్ని అందించి పేద ప్రజల వైద్యం కోసం తన మానవతా హృదయాన్ని చాటారు,మాదన్నపేట కట్టపైన శివాలయాన్ని పునర్మించి తన దైవభక్తిని చాటుకున్నారు మాదన్నపేట గ్రామాన్ని దత్తతగా తీసుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు నియోజకవర్గ అభివృద్ధికి నా ప్రతి ఆలోచనలలో భాగమై విద్య, వైద్యం మరియు దైవ కార్యక్రమాలలో తన దాతృత్వాన్ని చాటుకొని నియోజకవర్గ అభివృద్ధికి గొప్ప సహాయ సహకారాలు అందించిన మానవతవాదిని కోల్పోవడం దురదృష్టకరం, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానుదొడ్డ మోహన్ రావు గారి అంత్యక్రియలు ఈరోజు ఉదయం 12:00 గంటలకు హైదరాబాదులోని ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో జరుగుతాయి.

ఇట్లు,
పెద్ది సుదర్శన్ రెడ్డి
మాజీ శాసనసభ్యులు నర్సంపేట నియోజకవర్గం

## డాక్టర్ దొడ్డ మోహన్ రావు గారి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.


వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 15 జూన్ 2025.



దాత ,ప్రముఖ పారిశ్రామికవేత్త డాక్టర్ దొడ్డమోహన్ రావు గారు నిన్న రాత్రి మరణించగా, హైదరాబాద్ లోని వారి స్వగృహం లో పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.

# నాన్న సామ్రాజ్యంలో.. నేనే రాణిని.. - నాన్నను రాజును చేసే రోజెప్పుడో !

**సామాజిక సేవకురాలు పద్మజ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-**



నాన్న.. నా కథలో హీరో.. నేను పుట్టగానే మళ్లీ ఆడపిల్ల పుట్టింది.. ఎవరికైనా ఇచ్చేయమని అన్నారట. కానీ నాన్న.. భిక్షమెత్తుకునైనా బిడ్డను పెంచుకుంటా అని చెప్పాడట.అప్పటి నుంచి ఇప్పటి వరకు నేను అడిగిన ప్రతీది నాన్న.. ఇస్తూనే ఉన్నడు. ఓ మారుమూల పల్లె నుంచి పట్నం వరకు నా ప్రతీ ప్రయాణంలో నాన్న ఉన్నాడు. చిన్నప్పుడు హాస్టల్‌కు వెళ్లనని మారాం చేసినా.. ట్రంకు పెట్టె పట్టుకుని నాన్న నా వెంటే ఉన్నాడు. చదువు విలువ చెబుతూ జీవితపు పాఠాలు బోధిస్తూ ప్రయాణం కొనసాగించేవాళ్లం. అలాగని నాన్న గొప్ప చదువులు ఏం చదవలేదు. అప్పటికీ టెన్త్ కూడా పూర్తి చేయలేదు. కానీ పిల్లలు పీజీలు చేయాలని కలలు కన్నాడు. అక్కతో పాటు నాన్న ప్రైవేటుగా ఫీజు కట్టి.. టెన్త్ పరీక్ష రాశాడు. ఆయన సెకండ్ క్లాస్‌లో పాస్ అయినా.. అక్క మంచి మార్కులు తెచ్చుకోవడంతో మురిసిపోయాడు. ఊరంతా చెప్పుకుని పండుగ చేసుకున్నాడు.ఇప్పటికీ గుర్తు..టెన్త్ క్లాస్ చదువుతున్నప్పుడు స్కూల్‌లో నేను డిసిప్లెయిన్ లీడర్‌గా ఉన్నా. పేరెంట్స్ మీటింగ్‌లో మా క్లాస్ టీచర్ 'మీ పాప ఉపాధ్యాయులను ఎదిరిస్తుంది'అని నాన్నకు కంప్లెయింట్ చేసింది. అలా చెప్తుందని నేను ముందే ఎక్స్‌పెక్ట్ చేశా. నాన్న ఏమంటాడో అని రెండు రోజులు భయపడ్డా. కానీ మా నాన్న ఇచ్చిన ఆన్సర్‌కు మా మేడమ్ షాక్ అయింది. డిసిప్లెయిన్ లీడర్‌గా తన బాధ్యతను తను నిర్వర్తిస్తుంది తప్పేంటని అడిగాడు మా నాన్న. ఈ విషయాన్ని స్వయంగా మా టీచర్ పిలిచి నాకు చెప్పింది. నేను అదే చేశా నాన్న అని వివరణ ఇద్దామనుకున్న నాకు.. మా నాన్న నన్ను అర్థం చేసుకున్న తీరు ఒకరకంగా ఆశ్చర్యకరమే అనిపించింది. ఆ తర్వాత కూడా మా నాన్న మీ టీచర్ ఇలా నాకు కంప్లెయింట్ ఇచ్చిందనే ప్రస్తావన తేనేలేదు.సంపాదన మాటేలేదు..ఉన్నత చదువులు చదివిన మేము.. ఎందుకో తెలీదు ఇంట్లోనే స్టక్ అయిపోయాం. అసలు జాబ్ చేయాలనే ఆలోచన లేకుండా ముప్పొద్దులా తింటూ హాయిగా ఎంజాయ్ చేశాం. కానీ నాన్న ఒక్కమాట కూడా అనలేదు. చదువు పూర్తయింది కదా ఏదైనా పని చూసుకోవచ్చు కదా అని మాట వరుసకు కూడా ప్రస్తావించలేదు. మరి ఆయన పెంపకం మీద నమ్మకమో.. లేదంటే మరేదైనా కావచ్చు.. కానీ మాకు మేము రియలైజ్ అయి జాబ్ చేసే వరకు కూడా నాన్న ఏమనలేదు.నాడు అలా.. నేడు ఇలా..ఎట్టకేలకు జాబ్ వచ్చింది. మళ్లీ ఊరు విడిచి వెళ్లాల్సిన పరిస్థితి. ఇప్పుడు కూడా నాకు తోడుగా నాన్న ఉన్నాడు. చిన్నప్పుడు ట్రంకు పెట్టెతో హాస్టల్ లో వదిలిపెట్టినట్టు.. ఇప్పుడు కూడా చేతిలో బ్యాగ్ పట్టుకుని బస్టాండ్ వరకూ వచ్చి బస్సెక్కించారు. మేము ఉద్యోగాలు చేస్తుండగానే.. నాన్న ఉద్యోగవిరమణ చేశారు. ఇన్నాళ్లూ కష్టపడిన నాన్న.. కనీసం ఇప్పుడైనా హాయిగా విశ్రాంతి తీసుకుంటాడు అని భావించాం. కానీ ఇంట్లో అమ్మకి.. ఇంటికెళ్లినపుడు మాకు సహాయంగా పనిచేస్తూనే ఉన్నారు. తన శక్తినంతగా కూడగట్టుకుని నిర్మించిన నాన్న సామ్రాజ్యంలో నన్ను ఇప్పటికీ రాణిలాగే చూసుకుంటున్నాడు. నాన్న మాత్రం ఇప్పటికీ బంటు మాదిరిగానే కష్టపడుతూనే ఉన్నాడు. నాన్నని రాజు ను చేసే రోజు ఎప్పుడు వస్తుందో .. చూడాలి మరి.

## గడ్డం వివేక్ వెంకటస్వామి మైనింగ్ శాఖ మంత్రిగా పదవీబాధ్యతలుచేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగాలికలవడం జరిగింది.. మాస శేఖర్

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి 15 జూన్ 2025



న్యూస్ టుడే హైదరాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకటస్వామి తనయుడుగా గతంలో తెలంగాణ ఉద్యమం కోసం ఎంపీగా కొట్లాడినటువంటి వ్యక్తి అలాగే మాలల అస్తిత్వం కోసం కృషి చేసినటువంటి వివేక్ వెంకట్ స్వామికి రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్లో మైనింగ్ శాఖ మంత్రిగా కేటాయించిన సందర్భంగా సోమాజిగూడలోని తన నివాసంలో షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఉప్పల్ నియోజకవర్గ మాల సంఘాల ఇన్చార్జ్ శేఖర్ మాస వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాల సంఘం నేతలు సందీప్ భూషణ్ ,కొండ్ర రాములు , దేవుళ్ళపురుషోత్తం , పడిగం రామ్ నరసయ్య,కొంగర రామచందర్, నక్క సుందర్ ,భాస్కరరావు ,డి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం16 జూన్ 2025

## ఉప ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు
# తెలియజేసిన కర్క నాగరాజు

ప్రజా గొంతుక కూకట్ పల్లి



జన హృదయ నేత, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు, గ్రేటర్ హైదరాబాద్ అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు కర్క నాగరాజు వారి నివాసమైన ప్రజా భవన్ కు వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకే అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు అధ్యక్షులు జి.చెన్నయ్య, రమేష్ పాటిల్, కర్క మహేష్, జక్కుల అశోక్, జగన్, సదా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్లు దేవునితో సమానం ఎంపీ రవిచంద్ర

ప్రజా గొంతుక /హైదరాబాద్/ జూన్/ 15



వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని, డాక్టర్స్ కు సమాజంలో ఒక ప్రత్యేకమైన,గౌరవప్రదమైన స్థానం ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.డాక్టర్లను దేవుడితో సమానంగా పోల్చుతారని,భావిస్తారని వ్యాఖ్యానించారు.సుమన్ టీవీ ఆధ్వర్యాన ఆదివారం హైటెక్స్ నోవాటెల్ హోటల్ లో ఏర్పాటైన ఒక కార్యక్రమంలో సుమారు 500 మంది ప్రముఖ డాక్టర్లను సన్మానించారు.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తదితర ప్రముఖులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర ఏర్పాటుకు ముందు వైద్య రంగం వెనుకబడి ఉండేదని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి బాగా అభివృద్ధి చేశారన్నారు.జిల్లాకొక వైద్య, నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేయడమే కాక హైదరాబాద్, వరంగల్ నగరాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ నిర్మించడం జరిగిందని తెలిపారు.అంతకు ముందు తెలంగాణ విద్యార్థులు ఎంబీబీఎస్ చదవడానికి రష్యా, చైనా, ఉక్రెయిన్,పిలిప్పీన్స్, వియత్నాం తదితర దేశాలకు వెళ్లేవారని.. కేసీఆర్ తీసుకువచ్చిన సంస్కరణలతో వైద్య విద్య గతంలో కన్నా బాగా అందుబాటులోకి రావడంతో విదేశాలకు వెళ్లే వారి సంఖ్య తగ్గిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.కేసీఆర్ మార్గదర్శనంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా పనిచేసిన హరీష్ రావు ఆస్పత్రులలో మౌలిక సదుపాయాలను బాగా అభివృద్ధి చేశారని,బస్తీ దవఖానాలను పెద్ద సంఖ్యలో నెలకొల్పడం జరిగిందన్నారు.అలాగే ఫార్మా రంగం కూడా బాగా అభివృద్ధి చెందిందని, దేశానికి, ప్రపంచానికి అవసరమయ్యే మందులలో 50%పైగా ఇక్కడే నుంచే ఎగుమతి అవుతున్నాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు.కేసీఆర్ కిట్,అమ్మ ఒడి కార్యక్రమాల ద్వారా మాతాశిశు సంరక్షణకు ప్రాధాన్యతనిచ్చారని,డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని కొనసాగిస్తూ ప్రజల ఆరోగ్యాలను కాపాడడం జరిగిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.కరోనా మహమ్మారిని తరిమేసిన కోవాగ్జిన్ హైదరాబాద్ శివార్లలోని జినోమ్ వ్యాలీలోనే ఉత్పత్తి అయ్యిందని, ఇందుకు కృషి చేసిన వారిని ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా వచ్చి అభినందించడాన్ని ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.కేసీఆర్ హయాంలో పలు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ ప్రారంభమయ్యాయని, వైద్య సహాయం కోసం దేశ విదేశాల నుంచి కూడా పేషెంట్లు రావడంతో హైదరాబాద్ మెడికల్ టూరిజం హబ్ గా మారిందని ఎంపీ రవిచంద్ర వివరించారు.తన కూతురు గంగాభవాని కూడా గైనకాలజిస్టు అని, క్యాన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంతో ఆ వ్యాధి నివారణకు తన వంతు కృషి చేస్తుండడం అభినందనీయమన్నారు.సుమన్ టీవీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి హాజరైన తన కూతురు డాక్టర్ గంగాభవానిని మాజీ మంత్రి హరీష్ రావు సన్మానించి అభినందించడం జరిగిందని, ఇందుకు ఫాదర్స్ డే సందర్భంగా గర్విస్తున్నానని ఎంపీ రవిచంద్ర చెప్పారు.రోగులకు తమ వంతు విశేష సేవలందిస్తున్న 500మంది వైద్య నిపుణులను గుర్తించి వారిని సన్మానించడం,ఇంతమంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సుమన్ టీవీ ఛైర్మన్ సుమన్ అభినందనీయులని ఎంపీ రవిచంద్ర అన్నారు.ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇక ముందు కూడా మరెన్నో ఏర్పాటు చేస్తూ సుమన్ టీవీ వీక్షకులు,ప్రజల అభిమానాన్ని చూరగొంటూ దినదినాభివృద్ధి చెందాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్ తో కలిసి వైద్య నిపుణులను సన్మానించి జ్ఞాపికలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా రవిచంద్ర, నారాయణ,విఠల్ లను సుమన్ శాలువాలతో సత్కరించారు.

# ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ లు మరియు జనగణనలో కులగణన చేయాలని...

-భాహుజన రాజ్యసమితి మరియు బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 15 (ప్రజా గొంతుక ):



ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడిన వివిధ సంఘాల నాయకులు.. దేశంలో జనాభా లెక్కలు ద్వారా కులగణన ద్వారా వారి శాతాన్ని తెలిపి, ప్రభుత్వ రంగంతో పాటు, ప్రైవేట్ రంగాలలో రిజర్వేషన్లు కల్పన చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ..దేశంలో రోజు రోజుకు ప్రభుత్వ రంగం తగ్గిపోయి, ప్రైవేట్ రంగం పెరుగుతూ ఉన్నది. వాస్తవానికి ప్రభుత్వ రంగమే ఎక్కువగా ఉండాలి. కానీ అగ్రవర్ణ పెట్టుబడి దారీ మరియు వారి తొత్తు పాలకుల వల్ల ప్రైవేట్ రంగమే ఎక్కువగా పెరిగింది. అంతే కాకుండా ప్రైవేట్ కంపేనీలు కూడా ప్రభుత్వాల నుండి అనేక రాయితీలు పొందుతున్నాయి.అవి ప్రభుత్వం నుండి భూమి, నీరు, కరెంట్,బ్యాంక్ లోన్ లలో వడ్డీ రాయితీ, ముడి సరుకుల లో రాయితీ, వాటికీ అనివార్య కారణాల వల్ల పర్యావరణ సంబంధం అయిన నష్టాలు జరిగితే, నష్ట పరిహారం ఇన్సూరెన్సు రూపంలో ప్రభుత్వాలు చెల్లి స్తున్నాయి. అన్ని రకాల లబ్ది వివిధ ట్యాక్స్ ల రూపంలో ప్రభుత్వానికి వచ్చిన ప్రజా ధనం నుండి పొందుతున్నాయి కాబట్టి, అవి కూడా సామజిక బాధ్యత లో భాగంగా నిరుద్యోగులైన యువతకు ఎస్సీ ఎస్టీ , బీసీ రిజర్వేషన్ లను కల్పిస్తే బాగుంటుంది. దీని ద్వారా అన్ని వర్గాలకు ఉద్యోగ, భాగస్వామ్య అవకాశాలు కల్గుతాయి.కానీ ప్రైవేట్ కంపేనీలు హామీ ఇచ్చిన ఉద్యోగాలు కల్పించకుండా, ప్రభుత్వానికి సరియైన ట్యాక్స్ లు చెల్లించకుండా, బ్యాంక్ లోన్ లను ఎగ్గొడుతూ మోసం చేస్తున్నాయి. వారికి ఏ విధమైన నష్టం జరిగినా, పెద్ద ఎత్తున ప్రభుత్వం నుండి నష్టపరిహారం పొందున్నాయి. అంటే ప్రభుత్వాన్ని, ఇటు ఎక్కువ ధరలతో సామాన్య ప్రజలను మోసం చేస్తున్నాయి.కావున వేల, వందల కోట్లతో నడుస్తున్న లిమిటెడ్ మరియు ప్రైవేట్ లిమిటెడ్ కంపేనీలు, మరియు బిఎస్సి ఎన్ ఎస్ సి లో, షేర్ మార్కెట్ లో లిస్ట్ అయిన కంపేనీలు తప్పనిసరిగా రిజర్వేషన్ ల ద్వారా ఉద్యోగాలను బర్తీ చేయాలని బహుజనులు డిమాండ్ చేయాలి.ఇప్పటికే ప్రభుత్వాలు వివిధ కారణాలతో 14 లక్షల కోట్ల బ్యాంక్ రుణాలను కార్పొరేట్ ప్రైవేట్ కంపేనీలకు మాఫీ చేయడం జరిగింది. అందుకే ప్రైవేట్ కంపేనీల అవకతవకల మీద పెద్ద ఎత్తున ప్రభుత్వాలు విచారణ జరపాల్సి ఉన్నది.కొన్ని బడా కార్పొరేట్ కంపేనీలు వేల కోట్ల బ్యాంక్ రుణాలను కట్టకుండా విదేశాలకు పారిపోవడం జరిగింది. కనుక వారి మీద ప్రభుత్వాలు తప్పనిసరిగా విచారణ చేయాలి. బడా కార్పొరేట్ కంపేనీలలో తప్పనిసరిగా బహుజనులకు రిజర్వేషన్ లు కల్పించడానికి చట్టం చేయాలి. అదేవిధంగా ఈడబ్ల్యూఎస్ ద్వారా అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు కల్పించడము, బహుజన సమాజానికి పెద్ద ప్రమాదకరంగా , అభివృద్ధిని అడ్డుకునేందుకు ఆ చట్టాన్నికేంద్రం తీసుకురావడాని తీవ్రంగా ఖండిస్తున్నాము అని పలువురు వక్తలు మాట్లాడడం జరిగింది.పాల్గొన్న నాయకులు బాహుజన రాజ్య సమితి జిల్లా అధ్యక్షులు ఎం వాల్మీకి , కార్యదర్శి కే వినోద్ కుమార్, కోళ్ల హుస్సేన్ మరియు బిసి టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బి కే వెంకటేష్ , కార్యదర్శి కృష్ణయ్య , నాగర్ దొడ్డి వెంకటరాములు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు , కురువ పల్లయ్య టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు, ఇక్బాల్ భాషా పాలమూరు అధ్యయన వేదిక , వెంకటస్వామి సిపిఎం జిల్లా కార్యదర్శి, గోపాల్ యాదవ్ తెలంగాణ రైతాంగ సమితి, నరసింహులు సిఐటియు నాయకులు, సిద్ధార్థ కృష్ణ బిఎస్ఐ అధ్యక్షుడు, దామోదర్ అడ్వకేట్, నాగన్న సామాజిక ఉద్యమకారుడు, రైతు కూలీ సంఘం నాయకుడు వెంకన్న, విద్యార్థి నాయకుడు ప్రవీణ్ కుమార్, పిడియసు రాజు, ఏఐఎస్ఎఫ్ ,అడ్వకేట్ శ్రీనివాసులు, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఏ యం సి ఆధ్వర్యంలో ఘనంగా మల్లు భట్టి
# విక్రమార్క జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మదిర మార్కెట్ యార్డ్ లో గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఆర్థిక విద్యుత్ శాఖ ప్రణాళిక శాఖ మాత్యులు మల్లుబట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి నరసింహారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సూరంశెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చావా వేణు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ గారు మాజీ సర్పంచ్ లు బొమ్మకంటిహరిబాబు కర్నాటి రామారావు సూర్యదేవర కోటేశ్వరరావు ఎర్రపాలెం మండల నాయకులు చెరుకూరు కృష్ణారావు కె పి ఆర్ హోమ్స్ అధినేత యరమల పూర్ణచంద్రారెడ్డి గారు మైలవరపు చక్రి యువజన కాంగ్రెస్ మదిర మండల ఉపాధ్యక్షుడు సాలిక సురేష్ మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్ని
# పరామర్శించిన కార్పొరేట్ బ్రాంచ్ కమిటీ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 15/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (



భూపాల్ పల్లి) ఇటీవల ప్రస్రా అడవుల్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్( ఎస్సీ డబ్ల్యూ యు) జనరల్ సెక్రటరీ కామ్రేడ్ శ్రీ కొరిమి రాజ్ కుమార్ను భూపాల్ పల్లిలోని ఆయన నివాసంలో కార్పొరేట్ బ్రాంచ్ కమిటీ సభ్యులు కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పరామర్శించిన వారిలో కార్పొరేట్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కే.డబ్ల్యూ. క్రిస్టఫర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ సామల రాము, సివిల్ డిపార్ట్మెంట్ పిట్ సెక్రటరీ జె. రమేష్, కోల్ అనలిటికల్ ల్యాబ్ పిట్ సెక్రటరీ మల్లికార్జున్, మరియు సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కన్వెనెంట్ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జాగీరపు మధు ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం కొరిమి రాజ్ కుమార్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ క్లిష్ట సమయంలో యూనియన్ ఆయనకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రమాదం నుంచి ఆయన త్వరగా కోలుకుని తిరిగి కార్మికుల సేవలో నిమగ్నం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొరిమి రాజ్ కుమార్ ప్రమాదం జరిగిన తీరును వివరించారు. తనను పరామర్శించిన కార్పొరేట్ బ్రాంచ్ కమిటీ సభ్యులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల పక్షాన ఎల్లప్పుడూ నిలబడతానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పునరుద్ఘాటించారు.



## పుట్టిన రోజు వేడుకలలో పాల్గొన్న మాజీ
# మున్సిపల్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని తంగడపల్లి రోడ్డులో కళాశ్రీ ఫంక్షన్ హాల్లో సిపిఎం నాయకులు ఖయ్యూం కుమార్తె పుట్టినరోజు వేడుకలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వార్డు కౌన్సిలర్ గోపనగాని లక్ష్మణ్,ఎండి పాష, బండారు నరసింహ,ఆవుల యేసు,బూరుగు కృష్ణారెడ్డి, గోషిక కరుణాకర్,సిలువేరు మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో
# మధ్యప్రదేశ్ రాష్ట్రంలో...

-నిర్వహిస్తున్న సంఘటన్ అభియాన్ సృజన్ అభియాన్ కార్యక్రమానికి ,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 15 (ప్రజా గొంతుక):

మధ్యప్రదేశ్ లోని జాబువా ప్రాంతానికి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్.ఎస్.ఏ. సంపత్ కుమార్ ఇండోర్ విమానాశ్రయం వద్ద స్వాగతం పలికిన జాబువా జిల్లా అధ్యక్షులు ప్రకాష్ రఖా మరియు ఆ ప్రాంత శాసనసభ్యులు విక్రాంత్ బురియ మరియు కాంగ్రెస్ నాయకు లు కార్యకర్తలు తదితరులు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో అలంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ నాలుగు రోజులపాటు ముఖ్య అతిథిగా ఆ ప్రాంత ఇన్చార్జిగా పర్యటించనున్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# వికసిత్ భారత్...


జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 15 (ప్రజా గొంతుక):

వికాసిత్ భారత్ యొక్క అమృతకాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమం కోసం కార్యక్ర మంలో భాగంగా మోడీ గారి 11 సంవత్సరాల పరిపాలన విషయాలను చర్చించడానికినేడు మల్దకల్ మండలంలో జరిగిన టువంటి సమావేశానికి మల్దకల్ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథిగా రవికుమార్ ఎగ్ బోటే జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని రాబోవు మండల సమావేశాల గురించి క్షుణ్ణంగా కార్యకర్తలందరికీ వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముందుగా లక్ష్మీ తులసి మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది . మరి అదేవిధంగా 21న జరిగే యోగా డే మరియు 23న జరిగేటటువంటి పార్టీ కార్యక్రమం డాక్టర్ సమప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ గురించి మరి 25వ తారీకున రాజ్యాంగ హత్య దివస్ గురించి దీనిపై జరగవల సినటువంటి కార్యక్రమాలను వివరిస్తూ మోడీ గారి వికసిత్ భారత్ యొక్క అమృతకాలంలో జరిగినటువంటి పలు పేదల సంక్షేమ పథకాల గురించి సేవల గురించి వివరించి మరి జరగబోవు కార్యక్రమాలు ఖచ్చితంగా అన్ని మండల కేంద్రాలతో పాటు బూతు కేంద్రంలో జరగవలసినటువంటి కార్యక్రమాలను కూడా జరపవలసినదిగా కోరుతూ అందరికీ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు దామ నాగరాజు,జిల్లా కౌన్సల్ మెంబర్ ఏ,వి రెడ్డప్ప, వెంకటేష్, వీరన్న గౌడ్, వాసు రెడ్డి, కిషోర్, శివప్రసాద్, బలరాం, రమేష్,రాజశేఖర్, శేఖర్, మరియు నడి మల్దకల్ రాముడు వీరందరితోపాటు ఇతర ముఖ్య కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.



# విశ్వహిందూ పరిషత్ జోగులాంబ గద్వాల జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 15 (ప్రజా గొంతుక):



స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ ప్రాంత ఉపాధ్యక్షులు జగదీశ్వరయ్య ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నుకోబడింది. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులుగా అల్లూరి ఫణి మోహన్ రావు ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ కుమార్ కోశాధికారిగా బి. ఆనంద్ ఉపాధ్యక్షు లుగా బ్రహ్మేశ్వర్ రెడ్డి , మాణిక్య వెంకటేశ్వర్ , మరిడి శ్రీకాంత్ జయ శ్రీ గారు ఎన్నుకోబడ్డారు. సహ కార్య దర్శులుగా శ్రీకాంత్ రెడ్డి, మనోజ్ రెడ్డి, వెంకటేష్, మరియు మల్లేశ్వర రెడ్డి ఎన్నుకోబడ్డారు. అదేవిధంగా విశ్వహిందూ పరిషత్ వివిధ ఆయామాలకు సంయోజకులుగా మల్లికార్జున సాక్ రే , తిరుపతి మణి, విజయ్ కుమార్ గారు వెంకటేష్, శేషగిరిరావు, రంగనాయకులు, రవీంద్ర సింహాచార్య భాను ప్రకాష్ మరియు విశేష సంపర్క ప్రముఖ్ గా అల్లూరి రాము విశ్వసంపర్ ప్రము ఖ్ ఈశ్వరయ్య ఎన్నుకోబడ్డారు.

# ఫాదర్స్ డే ఎలా పుట్టింది.. ఎందుకు జరుపుకోవాలి.. చరిత్ర ఏం చెబుతోంది..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 15( ప్రజా గొంతుక ):



నాన్న శ్రమజీవి.. కుటుంబ కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేస్తూ అలుపెరుగని పోరాటం చేస్తాడు. కుటుంబ బాధ్యతలు మోస్తూ.. తన జీవితంలోని సంతోషాలను కోల్పోతాడు.తన ఇష్టాలు మర్చిపోయి.. తన వారి కోసం ఆలోచిస్తూ బతికేస్తాడు. తన పొట్టకట్టుకుని పిల్లల కడుపు నింపేందుకు అహోర్నిశలు కష్టపడుతుం టాడు. అయినా ఎందుకో నాన్నకి ఈ సమాజంలో అంత గుర్తింపు లేదనిపిస్తుంది. తల్లి నవమోసాలు మోసి బిడ్డకు జన్మనిస్తే.. ఆ బిడ్డను జీవితాంతం తండ్రి చూసుకుంటాడు. అయినా సమాజంలో తల్లికి దక్కిన ప్రేమ.. ఎందుకో తండ్రికి లేదనిపిస్తుంటుంది.అమ్మ జన్మనిస్తే.. నాన్న జీవితాన్ని ఇస్తాడు. అమ్మ కంటికి రెప్పలా చూసుకుంటే .. నాన్న కష్టాలు రాకుండా కావలి కాస్తాడు. అమ్మ కష్టం అందరికీ కనిపిస్తే.. నాన్న కష్టాన్ని గుండెల్లో దాచేసుకుంటాడు. అలుపెరగని సైనికుడై జీవన పోరాటం చేస్తాడు. తన అలసటని కూడా కనపడనీయకుండా బతుకుబండి ని నడిపిస్తాడు. కుటుంబ కోసం తన జీవితాన్ని ధారబోసే తండ్రి ప్రేమ, త్యాగానికి గుర్తుగా ప్రతి యేటా ఫాదర్స్ డే జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జూన్ మూడో ఆదివారాన్ని ఫాదర్స్ డేగా ప్రతి ఒక్కరు జరుపుకోవాలని ఆ చిన్నారి కోరారు.

# యోగా తోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది

ప్రజా గొంతుక న్యూస్, (జూన్15) సూర్యాపేట:





యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ జీవితములో యోగా నేర్చుకొని ఆనందంగా ఉండాలని ఉంద్రుగొండ గిరి దుర్గం చైర్మెన్ డాక్టర్ ఊర రామమూర్తి తెలిపారు.ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం యోగా గురువు చాడపాపిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ముందస్తు 11 వ అంతర్జాతీయ యోగ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లోమానసిక, శ్వాసకు సంబంధించిన చాలామంది ఇబ్బంది పడుతున్నారు ప్రతి వ్యక్తికి వ్యాయామం గాని యోగా గాని చేయడం ద్వారా కండరాలు కదలిక వచ్చేసి శ్వాసకు సంబందించిన ఇబ్బంది లేకుండా శరీరంలోని ప్రతి రక్త కణాలకు రక్త ప్రసరణ జరుగుతుందని చెప్పడం జరిగింది. ధ్యానం చేయడం ద్వారా కూడా ప్రశాంతత ఏర్పడుతుందని సమ బ్యాలెన్స్ తో ఆరోగ్యంగాఉండగలుగుతామని,సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే ఏ పని అయిన సంతోషంగా చేసుకోగలుగుతామని తెలిపారు. మొదట మనం తర్వాత కుటుంబం తర్వాత గ్రామం, పట్టణం, రాష్ట్రం దేశం ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్య వంత మైన దేశంగా ఏర్పడుతుందని తెలిపారూ .మనకు సంపాదనే ముఖ్యం కాకుండా ఆరోగ్యాన్ని సైతం సంపాదించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా యోగ సాధకులు ఆసనాలతో, లాఫింగ్ తో, ఆనందతాండవంతో, సూర్య నమస్కారాలు, యోగ డాన్స్ చేస్తూ సంతోషపరచడం జరిగినది. ఈ కార్య క్రమంలో దంత వైద్యులు నిర్మల్ కుమార్, ఆయుర్వేదిక్ ఆయుష్ శాఖ అధికారి రాంప్రసాద్, సంత్ నిరంకార్ సంస్థ సూర్యాపేట అధ్యక్షురాలు కడారీ సరళ యోగ గురువు చాడ పాపిరెడ్డి తో పాటు సాధకులు భాస్కర చారి,సుదర్శన్ రెడ్డి,సుధాకర్, శేఖర్, మల్లారెడ్డి, గోరంట్ల శ్రీనివాస్, మమత, కళ్యాణి జ్యోతి,మంజుల, పద్మ, సుజాత, శ్రీదేవి, దివ్య, ఉమా, రజిత, బాణాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి మురళీకృష్ణ, ధనలక్ష్మి, అనిత, కవిత, కృష్ణారెడ్డి,అశోక్ రెడ్డి, మొదలగు వారు పాల్గొన్నారు.

# క్యాతనపల్లిప్రెస్‌క్లబ్ సమన్వయకర్తగా దుస్సా శివప్రసాద్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్





రామకృష్ణాపూర్ ఆదివారం క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ సమన్వయకర్త గా సీనియర్ జర్నలిస్టు శివప్రసాద్ (నినాదం పత్రిక,డిఎస్ పి మీడియా)ను క్లబ్ సభ్యులు నియమించారు. పట్టణంలోని స్థానిక శిశు మందిర్ పాఠశాలలో అధ్యక్షులు రామిల్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన క్లబ్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ సమావేశంలో మొదటగా సింగరేణి ప్రాంత సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ ఉద్యమకారుడు ఎండి మునీర్ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం క్లబ్ అధ్యక్షులు రామిళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూత్వరలో నూతన కమిటీని నియమించేందుకు, సంఘ భవిష్యత్ కార్యకలాపాల నిర్వహణ రూపొందించడానికి పట్టణ సీనియర్ పాత్రికేయులు దుస్స శివప్రసాద్ ను క్లబ్ సమన్వయకర్త గా నియమించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన దుస్స శివప్రసాద్ మాట్లాడుతూ త్వరలో నూతన కమిటీని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తామని అన్నారు. పట్టణంలోని ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని సంఘాల వారు సహకరించాలని తెలిపారు.ఈ సందర్భంగా క్లబ్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు కలువల శంకర్, కనుకుంట్ల సుభాష్,మెరుగు నారాయణ,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# వృద్ధుల కోసం ప్రత్యేక సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్




రామకృష్ణాపూర్ వృద్ధుల కోసం ప్రత్యేక సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతె అన్నారు.ఆదివారం ప్రపంచ వృద్ధులపై వేధింపుల అవగాహనదినోత్సవం సందర్భంగా పట్టణంలో ఆయన మాట్లాడారు. వృద్ధులు సామాజికంగా ఒంటరిగా ఉండకుండా, వారి అవసరాలకు తగిన సంరక్షణను అందించడానికి సంరక్షణ కేంద్రాలు అవసరమని అన్నారు.ఈ కేంద్రాలు ఏర్పాటు చేస్తే వారికి అవసరమైన అన్ని సేవలు అందుతాయన్నారు.ప్రభుత్వం వృద్ధుల సంరక్షణ కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించలన్నారు.ఈ కేంద్రాలు అన్ని ప్రాంతాలలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.సమాజంలో స్వచ్ఛంద సంస్థలు,వ్యక్తులు కూడా వృద్ధుల సంరక్షణకు సహాయం చేయాలన్నారు. ఈ కేంద్రాల ఏర్పాటు ద్వారా, వృద్ధులు గౌరవంగా, సంతోషంగా జీవించడానికి వీలవుతుందన్నారు. కార్యక్రమంలో డోలు సారంగపాణి, సత్యనారాయణ, వెంకటి, శంకరాచారి, రాజు మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిద్దార్థ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

26 ఏళ్ల తర్వాత కలుసుకొని జ్ఞాపకాలు పంచుకున్న స్నేహితులు ప్రజా గొంతుక న్యూస్,(జూన్15) సూర్యాపేట :



జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో 1998- 99 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని త్రిబుల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.26 ఏళ్ల తర్వాత కలుసుకున్న నాటి విద్యార్థులంతా ఒకచోట చేరి వారి జ్ఞాపకాలను పంచుకున్నారు.నేటి తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని ఆనందంగా గడిపారు.ఎన్నో సంవత్సరాల తర్వాత తామందరం ఒకచోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.అనంతరం తమకు విద్యాబుద్దులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులనుఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి విద్యార్థులంతా నేడు వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మద్రు హనుమంతరావు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, జితేందర్ రెడ్డి, కుశలవ రెడ్డి, సత్యనారాయణ, వేణుగోపాలరావు, వెంకటరెడ్డి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

సోమవారం16 జూన్ 2025



# నందిన్నె గ్రామంలో నూతన షాపు ప్రారంభం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 15 (ప్రజా గొంతుక ):

జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో బైక్, అగ్రికల్చర్, స్పేయర్,సర్వీస్,బైపాస్ రోడ్డు నందిన్నె గామంలో పెట్రోల్ బంక్ పక్కన నూతన షాపు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, నందిన్నె మహాదేవ్,భగీరప్ప,గోకారప్ప,పెద్ద భీమరాయుడు,రామాపురం మల్లప్ప,తదితరులు పాల్గొన్నారు.

# నూతన వదు వరులని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 15 జూన్ 2025.



అమీనాబాద్ గ్రామానికి చెందిన మామిండ్ల లచ్చమ్మ కొమురయ్య దంపతుల కుమారుడు దయాకర్–శాలినిల వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులని, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పీసీసీ సభ్యులు పాలయి శ్రీనివాస్ ,పెండెం రామనంద్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి ,మాజీ ఎంపీపీ వీరా రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ , కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, మురహరి రవి, దామోదర్, దిలీప్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో.

–కేంద్ర నైపుణ్యాభివృద్ధి మరియు ఎంటర్ప్రెన్యూర్షిప్ శాఖ మంత్రి జయంత్ చౌదరి భేటీ, ప్రజా గుంతక డెస్క్( జూన్ 15):



రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై చర్చ. రాష్ట్రంలో స్కిల్ డెలప్మెంట్ కు సంబంధించి తీసుకుంటున్న చర్యలను కేంద్ర మంత్రికి వివరించిన సీఎం రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించిన కేంద్ర మంత్రి. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ కు కేంద్ర ప్రభుత్వ సహకారం ఉంటుందన్న కేంద్ర మంత్రి జయంత్ చౌదరి రేపు కౌశల్ మందన్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చిన కేంద్ర మంత్రి జయంత్ చౌదరి ఉన్నారు.

# 24న ఎంపీడీవో కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయండి

ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకలు వలిగొండ జూన్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి



ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిజమైన పేదలకు తీవ్రని అన్యాయం జరిగిందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మార్టూరు బాలరాజ్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల కార్యదర్శి సిరిపంగి స్వామి లు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో అనేక అవకతవకలు జరిగాయని ఇందిరమ్మ కమిటీలు అనే పేరుతో కాంగ్రెస్ కార్యకర్తలను కమిటీలలో పెట్టుకొని వారికి ఇష్టం వచ్చిన వారికే ఇండ్లు మంజూరు చేయడం దుర్మార్గమని వెంటనే విచారం చేపట్టాలని. ఈనెల 24న వలిగొండ ఎంపీడీవో కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని వారు అన్నారు ఆదివారం పులిగిల్ల గ్రామంలో సిపిఎం మండల కమిటీ సమావేశం సీనియర్ నాయకులు శీర్క శ్రీశైలం రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది రాజకీయాలకు అతీతంగా గ్రామ సభలలోనే ఎంపిక జరగాలని అందుకు విరుద్ధంగా ఇండ్లు మంజూరు చేయడం మంచిది కాదన్నారు అలాగే కాంగ్రెస్ నాయకులు అధికారులను బెదిరించడం పేదలను గుర్తించి అధికారులు ఎంపిక చేస్తే మీరెవరు ఎంపిక చేస్తారని మేము ఇచ్చిన లిస్ట్ ఫైనల్ అని బెదిరించడం చూస్తుంటే కాంగ్రెస్ నాయకుల అరాచకాలు తీవ్రమైతున్నాయని అధికారులు రాజకీయాలకు అతీతంగా ఇండ్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్ వాకిటి వెంకటరెడ్డి కందడి సత్తిరెడ్డి మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు కల్లూరి ముత్యాలు దుబ్బ లింగం తదితరులు పాల్గొన్నారు

# తేగడ విగ్నేశ్వర ఆలయం లో వరసిద్ధివినాయకకల్యాణమహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం తేగడ గ్రామంలోజరుగుతున్నటువంటి విగ్నేశ్వర ఆలయం నందు వరసిద్ధి విఘ్నేశ్వర కళ్యాణం మహోత్సవం జరుగుతున్న మహోత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం గ్రామస్తులు గంగ నీలకై బయలుదేరి గంగ నీళ్ళు తెచ్చి గణపతికి లక్ష గరికార్చన,సిద్ధి బుద్ధి సమేత వరసిద్ధి వినాయక కల్యాణ మహోత్స వం కన్నుల పండుగగా.గ్రామస్తులు పెద్దలు దాతలు విరాళాలతో నిర్వహించారు. ఉదయం ఆదివారం గణపతి పూజ, లక్ష్మి గణపతి, ప్రధాన కలశ స్థాపన, నిర్వహించారు., సాయంత్రం విఙ్ఞేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ విగ్రహాలని గ్రామాల్లో ఊరేగింపుగా నిర్వహించారు. ఆదివారం జరిగిన పూజా కార్యక్రమాల్లో గ్రామస్తులు దాతలు పెళ్లి పీటల మీద కూర్చుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం దాతలు ఇచ్చిన విరాళాలతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సదర్భంగా వేద పండితులు వారికి ఆశీస్సులను అందించారు గ్రామ ప్రజలు దాతలు పిల్లలు పెద్దలు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కళ్యాణం తేగడ గ్రామంలో ఇక్కడ నిర్వహించడం ఆనందదాయకమని, గ్రామస్తులు దాతలు పెద్దలు అవస రమైన సహాయ సహకారాలు అందిస్తాం అన్నారు. వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు హా జరై దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో వేధపండితులు, భక్తులు, గ్రామస్తులు పెద్దలు పిల్లలు దాతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పద్మశాలి కుల బంధువుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




నేలపట్ల గ్రామంలో పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ప్రధానంగా మా నేలపట్ల గ్రామంలో పద్మశాలి కుల సంఘం పూర్వికులు 70 సంవత్సరాల క్రితం సుమారు మూడు ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది అట్టి భూములు పద్మశాలి కులదైవమైన భద్రావతి మద్దెలమ్మ దేవాలయం నిర్మించుకోవడం జరిగింది పెద్ద పండుగ కూడా చేయడం జరిగింది ఇటీవల కాలంలో స్థానిక ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ ఆధ్వర్యంలో ఆ ఆ బద్రావతి దేవాలయం వద్ద ఎంపీటీసీ నిధులు 2,00,000 రూపాయల నిర్మాణంతో వాటర్ ట్యాంక్ నిర్మించుకోవడం జరిగింది. పద్మశాలి కుల బంధువుల అవసరాల నిమిత్తం మినీ ఫంక్షన్ హాల్ వాష్రూమ్స్ భూమి చుట్టూ ఫెన్సింగ్ జాలి గేటు పద్మశాలి కుటుంబాల దాతల సహాయంతో సుమారు పది లక్షల రూపాయలతో ఏర్పాటు చేసుకొని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి నిజాం కాలేజీ ప్రొఫెసర్ తడక యాదగిరి గారు ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవుల ఐక్యతని వివరిస్తూ భవిష్యత్తులో రాజకీయంగా ప్రముఖ పాత్ర వహించాలని కొండ లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పేసి సందేశం ఇచ్చి పద్మశాలి కులస్తులను ఉత్సాహపరచడం చేశారు ఈ కార్యక్రమంలో ఈ యొక్క నిర్మాణాలకు సహకరించిన దాతలు అందరిని కూడా ప్రతి ఒక్కరు కూడా పేరుపేరునా శాలువా మెమెంటుతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు తడక శ్రీనివాసు కార్యదర్శి గుర్రం వెంకటేశ్వర్లు స్థానిక మాజీ ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ మాజీ సర్పంచ్ తడక రామాంజనేయులు మాజీ ఉపసర్పంచులు తడక వెంకటేశం గుర్రం వెంకటేశం జిల్లా కుల సంఘం ఉపాధ్యక్షులు కూడా రాములు మరియు కులస్తులుఈరోజు నేలపట్ల గ్రామంలో పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవులు ఆత్మీయ సమ్మేళనం జరిగింది ప్రధానంగా మా నేలపట్ల గ్రామంలో పద్మశాలి కుల సంఘం పూర్వికులు 70 సంవత్సరాల క్రితం సుమారు మూడు ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది అట్టి భూములు పద్మశాలి కులదైవమైన భద్రావతి మద్దెలమ్మ దేవాలయం నిర్మించుకోవడం జరిగింది పెద్ద పండుగ కూడా చేయడం జరిగింది ఇటీవల కాలంలో స్థానిక ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ ఆధ్వర్యంలో ఆ ఆ బద్రావతి దేవాలయం వద్ద ఎంపీటీసీ నిధులు 2,00,000 రూపాయల నిర్మాణంతో వాటర్ ట్యాంక్ నిర్మించుకోవడం జరిగింది పద్మశాలి కుల బంధువుల అవసరాల నిమిత్తం మినీ ఫంక్షన్ హాల్ వాష్రూమ్స్ భూమి చుట్టూ ఫెన్సింగ్ జాలి గేటు పద్మశాలి కుటుంబాల దాతల సహాయంతో సుమారు పది లక్షల రూపాయలతో ఏర్పాటు చేసుకొని ఈరోజు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి నిజాం కాలేజీ ప్రొఫెసర్ తడక యాదగిరి గారు ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవుల ఐక్యతని వివరిస్తూ భవిష్యత్తులో రాజకీయంగా ప్రముఖ పాత్ర వహించాలని కొండ లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకోవాలని చెప్పేసి సందేశం ఇచ్చి పద్మశాలి కులస్తులను ఉత్సాహపరచడం చేశారు ఈ కార్యక్రమంలో ఈ యొక్క నిర్మాణాలకు సహకరించిన దాతలు అందరిని కూడా ప్రతి ఒక్కరు కూడా పేరుపేరునా శాలువా మెమెంటుతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు తడక శ్రీనివాసు కార్యదర్శి గుర్రం వెంకటేశ్వర్లు స్థానిక మాజీ ఎంపీటీసీ తడక పారిజాత మోహన్ మాజీ సర్పంచ్ తడక రామాంజనేయులు చేనేత సహకార సంఘం అధ్యక్షులు పిల్ల మరి శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచులు తడక వెంకటేశం గుర్రం వెంకటేశం జిల్లా కుల సంఘం ఉపాధ్యక్షులు కోడం రాములు మరియు కులస్తులు గంజి లింగేష్ గుర్రం శ్రీరాములు గుర్రం కృష్ణయ్య గుర్రం నరసింహ గుర్రం శ్రీనివాసులు తడక చంద్రశేఖర్ గుర్రం గోవర్ధన్ తదితరులు సుమారు 200 మంది నేలపట్ల పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు తడక కోటేశ్వర్ చందూరు సత్యం పిల్ల మరి కిరణ్ మదన్ గంజి లింగేష్ గుర్రం శ్రీరాములు గుర్రం కృష్ణయ్య గుర్రం నరసింహ గుర్రం శ్రీనివాసులు తడక చంద్రశేఖర్ గుర్రం గోవర్ధన్ తదితరులు సుమారు 200 మంది నేలపట్ల పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

# గాయత్రి బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి

రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్ ప్రజా గొంతుక న్యూస్, (జూన్15) సూర్యాపేట:



గాయత్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు సేవలను వినియోగించుకొని ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం పాత మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా గాయత్రి బ్యాంకు 65 వ బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలకు ఈ బ్యాంకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. బ్యాంకు అందిస్తున్న భీమ సౌకర్యాలను వినియోగించుకోవాలని, నగదు రహిత సేవల మూలంగా ప్రజలకు కలిగే ప్రయోజనాలు,సైబర్ నేరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.గృహ రుణాలు, వ్యక్తిగత రుణాలు,విద్యా రుణాలు, వాహన రుణాలు మొదలైనవి పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టెక్స్ టైల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గందూరి శంకర్, శ్రీరామ్ సేవ ట్రస్ట్ అధ్యక్షులు తోట శ్యాంప్రసాద్, ఐఎంఎ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఆనంద్ దాండ్గే, కిరాణం ఫ్యాన్సీ అసోసియేషన్ అధ్యక్షులు వెన్నె రామచంద్రారెడ్డి, వ్యాపారవేత్త తోట సీతారాం ప్రసాద్, ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్, బ్యాంక్ మేనేజర్ తాడేపల్లి రవికుమార్, రీజినల్ హెడ్ శ్రీనివాసులు, లక్ష్మి, తిరుపతి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో అడ్మిషన్లు ప్రారంభం

మహ్మదాబాద్ జూన్ 15 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల గ్రామంలో గల ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో 3.వ తరగతి నుంచి 10,వ తరగతి వరకు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో తెలుగు, మరియు ఇంగ్లీష్ మీడియం చదివే విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమైనవని హాస్టల్ వార్డెన్ అశోక్ తెలిపారు,ఈ వసతి గృహంలో అడ్మిషన్ అయిన విద్యార్థికి ఉచిత నోట్ పుస్తకాలు,యూనిఫాం, స్కూల్ బ్యాగ్,షూ,పెట్టే, ప్లేటు, గ్లాసు, బెడ్డింగ్ మెటీరియల్, అలాగే కాస్మోటిక్ చార్జెస్ ఉచితంగా అందిస్తామని అన్నారు,విద్యార్థులకు మెనూ ప్రకారం పప్పు కూరగాయలు తో పౌష్టికాహారం అందిస్తాం, అరటిపండు, గుడ్డు, స్నాక్స్, అందిస్తాం ప్రతిరోజు ఉదయం పూట బోండా, లేదా పూరి,దోష,ఇడ్లీ, ఆదివారం నాడు చికెన్ అందిస్తామని అన్నారు,అలాగే చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అర్థమయ్యే రీతిలో విద్యను అందించేలా ఉపాధ్యాయులకు తెలియజేసి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకునేలా ప్రోత్సహిస్తామని అన్నారు, ఈ వసతి గృహంలో ఉచిత అడ్మిషన్ కొరకు ఆధార్ కార్డు, కులం, ఆదాయం, సర్టిఫికెట్ మరియు పాఠశాల బోనఫైడ్ మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈ వసతి గృహాన్ని సందర్శిస్తే ఉచిత అడ్మిషన్లు అందిస్తామని అన్నారు,

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులందరికి ఇండ్లు

మాజీ జెడ్పిటిసి గుమ్మడి సమ్మయ్య ప్రజాగొంతుక // మంగపేట //



మంగపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీదని ప్రజలు ఎవరు అధైర్య పడద్దని మాది జెడ్పిటిసి సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. గత కొంతకాలంగా మండలంలో టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఇందిరమ్మ ఇండ్లపై రాద్ధాంతం చేస్తున్నాయని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక రాష్ట్రవ్యాప్తంగా ఇండ్లు లేని నిరుపేదల గురించి సర్వే నిర్వహించారని ఆ సర్వేలో ఇల్లు లేని నిరుపేదలను గుర్తించినట్టు తెలిపారు. ప్రభుత్వ పాలసీలో భాగంగా నియోజకవర్గానికి సంవత్సరానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ములుగు నియోజకవర్గానికి దాదాపుగా 4 ఇండ్లను విడుదల చేసినట్టు తెలిపారు. అయితే మొదటి విడతగా ఆయా గ్రామాల్లోని పూర్తిగా ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి మట్టి ఇండ్లను గుర్తించి మొదటి విడతలో వారికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. మరి కొన్ని ఇండ్లను రెండో విడత ఆ తర్వాత మూడో విడతలలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మొదటి విడుదల వచ్చిన ఇండ్లను చూసి కొంతమంది లబ్ధిదారులు ఆందోళన చెంది ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఆరోపణ చేస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ దేనని అందుకు కట్టుబడి ఉన్నట్టు తెలిపారు మొదటి విడత అనంతరం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రెండో విడత ఇందిరా మహిళలను మంజూరు చేయనున్నట్టు ఆయన వివరించారు. మొదటి విడతలో వచ్చిన ఇండ్లను చూసి టిఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని గత పది ఏళ్ల కాలంలో నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తామని మభ్యపెట్టి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుంటే ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేక నిరుపేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి లేనిపోని మాటలు చెప్పి ప్రజలు ఆందోళనకు గురయ్యేలా ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు తమ తప్పుడు ప్రచారాలను మానుకోవాలని నిరుపేదలైన ప్రతి ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు ఇండ్లను ఇచ్చి తీరుతామని ప్రజల వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టిఆర్ఎస్ నాయకులు మాటలు అస్సలే నమ్మవద్దని ఆయన కోరారు

# జేఏసీ అడ్హక్ కమిటీకి కొత్త కన్వీనర్లు ఎంపిక

గ్రామపంచాయతీ సిబ్బందికి శాశ్వత ఉద్యోగ భద్రత డిమాండ్
ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం (చిక్కిరి.శ్రీకాంత్)







గ్రామపంచాయతీ ఉద్యోగ సంఘాల హడ్ హక్ కమిటీ ఏర్పాటు.పాల్గొన్న రాష్ట్ర,జిల్లా నేతలు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామపంచాయతీలో ఆదివారం గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు జరిగింది. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షుల అనుమతితో రాష్ట్ర జేఏసీ అడ్ హక్ కమిటీ కన్వీనర్లను ఎన్నుకున్నారు. సమావేశంలో మూడు సంఘాల రాష్ట్ర అధ్యక్షులు మామిడాల నరసింహులు,సాదుల శ్రీకాంత్,బింగి గణేష్ ల ఆధ్వర్యంలో పంచాయతీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి గాను ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు గాను ఐక్య కార్యాచరణ రూపొందించేందుకు ప్రకటించారు.త్వరలో ఈ మేరకు అన్ని సంఘాల బాధ్యులతో మరో సమావేశం ఏర్పాటు చేయనట్లు వారు ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోవర్ బిల్ కలెక్టర్లను జీవో 51 నుంచి మినహాయింపు చేయాలని,పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించి పెర్మనెంట్ చేయాలని,కారోబార్,బిల్ కలెక్టర్లను పంచాయతీ అసిస్టెంట్లుగా నియమించాలని,గ్రామపంచాయతీలో పనిచేస్తున్న అన్ని కేటగిరీల సిబ్బందికి కనీస అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర జేఏసీ అడ్హక్ కన్వీనర్లుగా పిల్లి రవి,మేకల శ్రీధర్,కంజర్ల భాస్కర్,జంగయ్య, వంగ రవీందర్,మురళి,కొండ గొర్ల శీను,అంకం సదానందం,రత్నాపురం పద్మారావు,చిలుక మారుతి.సిహెచ్ మల్లా చారి లను ఎన్నుకున్నారు.హడ్ హాక్ కన్వీనర్లతో తో పాటు అన్ని సంఘాల రాష్ట్ర అధ్యక్షులతో హైదరాబాదులో త్వరలో మరో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వారు వెల్లడించారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా ముఖ్య నాయకులు జొన్నకోటి వెంకటేష్,బాలరాజు,శ్రీనివాస్,దయాకర్ రెడ్డి,ములుగు సురేందర్,రాగల లక్ష్మణ్,పరశురాములు రాజు,విజయ్,సంతోష్ కుమార్,కృష్ణ,కనుకయ్య,రమేష్,తిరుపతి,మహేందర్,శేఖర్ కొమురవెల్లి ప్రదీప్ సతీష్,ప్రభాకర్,గొల్లపల్లి బాబు,ఇప్ప వెంకటేష్,బాలరాజు,ఆంజనేయులు,రాజ్ మీరు, రాజేందర్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.



## మన ఆలోచన సమితి వ్యవస్థాపకులు రాష్ట్ర

# అధ్యక్షుడు కటకంనర్సింగ్ రావు:

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ ):

మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండల కేంద్రంలో బీసీల సామాజిక, ఆర్థిక రాజకీయ చైతన్యమే లక్ష్యంగా ముందుకు సాగాలని మన ఆలోచన సమితి వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు అన్నారు. ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో మన ఆలోచన సాధన సమితి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాలలో వెనుకబడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ఉద్యమకారులతో వివిధ కుల సంఘాలతో ఇప్పటికే సమావేశాలు నిర్ణయించామని గ్రామ గ్రామాన మన ఆలోచన సమితి విస్తరింప చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా వెనుకబడి ఉన్నారని మనందరం కలిసికట్టుగా ఉండి రాజాధికారం దిశగా ముందుకు సాగాలని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు ముదిరాజు చైతన్య వేదిక మునుగోడు ఇన్చార్జి కొండల్, మర్రిగూడెం మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య , ఎం. రవి ,పగడాల రఘు ,మహేష్ ,బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రైవేటు కన్వెయన్స్ డ్రైవర్లకు చట్టబద్ధమైన , ఉద్యోగ భద్రత కల్పించాలి

ఏఐటీయూసీ డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్, జూన్ 15/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(కొత్తగూడెం) సింగరేణిలో పనిచేస్తున్న ప్రైవేటు కన్వెయన్స్ డ్రైవర్లకు చట్టబద్ధంగా హక్కులు కల్పించాలని, చట్టబద్ధంగా వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, చేస్తున్న పని ఆధారంగా వేతనాలను లెక్క కట్టాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే.డబ్ల్యూ. క్రిస్టఫర్ డిమాండ్ చేశారు.ఆదివారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లో పనిచేస్తున్న ప్రైవేటు కన్వెయన్స్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశాన్ని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ాయకులు మాట్లాడుతూ, సింగరేణిలో జీవో ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నట్లుగా లెక్కలలో చూపించి, వాస్తవంగా పూర్తి వేతనాలు డ్రైవర్లకు చెల్లించడం లేదని ఆరోపించారు. దీని మూలంగా ఒక్కొక్క డ్రైవరు నెలకు రూ. 5 వేల నుంచి రూ. 6 వేల దాకా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతినెలా ఏడవ తేదీ లోపు అందాల్సిన జీతాలు 15వ తేదీ తర్వాతనే యజమానులు చెల్లిస్తున్నారని, డ్రైవర్లకు ఉద్యోగ భద్రత లేక తీవ్ర అభద్రతా భావంలో ఆందోళన చెందుతున్నారని అన్నారు. సింగరేణి యాజమాన్యం (సీఎంపీఎఫ్) కింద 15% అడహక్ పేమెంట్ పేరుతో కట్ చేసిన డబ్బుల సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. గత మూడు సంవత్సరాల నుండి కటింగ్ అయిన సీఎంపీఎఫ్ డబ్బుల లెక్కలు ఇంతవరకు డ్రైవర్లకు చూపించకపోవడంతో ఆందోళన చెందుతున్నారని విమర్శించారు.ప్రైవేటు కన్వెయన్స్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ దశల వారీ పోరాటాలకు సిద్ధమవుతుందని, డ్రైవర్లందరూ ఐక్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె. మధు, ఇ. ప్రవీణ్, ఏ. లక్ష్మీనారాయణ, ధనరాజ్, రంజిత్, యూసఫ్, విష్ణు, భవాని ప్రసాద్, వంశీ, బాలకృష్ణ, సి. హెచ్. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# రామాంజనేయులు పెళ్లిరోజు శుభాకాంక్షలు...

సీనియర్ జర్నలిస్టు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 15 ( ప్రజా గొంతుక)

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు రామాంజనేయులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలుపుతూ..ఇటువంటి పెళ్లి రోజులు ఎన్నో జరుపుకోవాలని జిల్లా ప్రజలు, జోగులాంబ గద్వాల జిల్లా జర్నలిస్టులు ప్రత్యేక పెళ్లిరోజు శుభాకాంక్షలు..ఆయన ఆరోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని ఆ దేవుని ప్రతి ఒకరు మనస్ఫూర్తిగా కోరారు.

# శంషాబాద్‌లో బీఓసీ మహాసభలకు విశేష స్పందన

హుడా కాలనీ, గోల్కొండ శాఖల్లో ఏకగ్రీవ కమిటీల ఎన్నిక ఐక్యతే బలమని కార్మిక నాయకుల పిలుపు
శంషాబాద్, జూన్ 15 (మన ప్రజా గొంతుక):





శంషాబాద్ మండల పరిధిలో బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ సంఘం (బీఓసీ) ఆధ్వర్యంలో ఆదివారం హుడా కాలనీ, గోల్కొండ గ్రామాల్లో జరిగిన శాఖ మహాసభలకు కార్మికులు విస్తృతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండు శాఖలకూ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.హుడా కాలనీ శాఖ కమిటీ ఎన్నికలుఈ సమావేశానికి బీఓసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మండల కార్యదర్శి నర్రా గిరి అధ్యక్షత వహించారు.యేసును శాఖ కార్యదర్శిగా, రాములను సహాయక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా నర్రా గిరి మాట్లాడుతూ“ఒక్కొక్కడి శక్తితో కాదు%ॐ% ఐక్యతతోనే ఉద్యమం విజయవంతం అవుతుంది. శాఖలు బలోపేతం కావాలి. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే స్థాయికి ఎదగాలి” అని పిలుపునిచ్చారు.గోల్కొండ శాఖ కమిటీ ఎన్నికలు:అదే రోజు గోల్కొండ గ్రామంలో జరిగిన శాఖ మహాసభకు కూడా నర్రా గిరి అధ్యక్షత వహించారు.నరేష్‌ను శాఖ కార్యదర్శిగా, అంతమ్మను సహాయక కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి నరేష్ నాయక్ మాట్లాడుతూ,“కార్మికుల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీగా సమర్థ కార్యాచరణ చేపడతాం” అని తెలిపారు.బీఓసీ రాష్ట్ర నాయకుడు అన్నెపు ప్రభు మాట్లాడుతూ,“ప్రతి కార్యదర్శి సేవకుడిగా పనిచేయాలి. సభ్యత్వం పెంపుతో పాటు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యాచరణ ఉండాలి. శాఖలు ప్రజా సమస్యలపై నిస్వార్థంగా నిలబడాలి” అని సూచించారు.ఈ మహాసభల్లో మండల ఏఐటీయూసీ అధ్యక్షుడు, బీఓసీ మండల కార్యదర్శి రాజు పాల్గొని, నూతన కమిటీలకు శుభాకాంక్షలు తెలిపారు. అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు.వైద్య సేవలు, బీమా, హాజరు, కార్మిక హక్కులపై సభల్లో చర్చలు జరిగాయి. ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి.కార్మికులు మాట్లాడుతూ, “కొత్త కమిటీలు బాధ్యతగా పనిచేస్తాయని నమ్మకం ఉంది. సభ్యత్వం పెంపు, సమస్యల పరిష్కారంపై కార్యాచరణ చేపట్టాలి” అని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం16 జూన్ 2025

# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి: సీపీఐ శంషాబాద్‌లో గోడపత్రిక విడుదల కార్యక్రమం
శంషాబాద్, జూన్ 16 (ప్రజా గొంతుక):



మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం దండకారణ్యంలో అమలుచేస్తున్న ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని, శాంతి చర్చలకు ముందు వరుస కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం శంషాబాద్ మండల కేంద్రంలో శాంతి చర్చల కమిటీ ప్రచురించిన గోడపత్రికను రాష్ట్ర, జిల్లా సీపీఐ నేతలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ,"కేంద్ర బలగాలు దండకారణ్య అడవిలో మావోయిస్టులను ముట్టడి చేసి, పెద్దఎత్తున ఆపరేషన్ చేపట్టుతున్నాయి. దాదాపు 2000 మందిని ఎన్కౌంటర్ చేయాలన్న దురుద్దేశంతో ఇది జరుగుతోంది. దీనిని తక్షణమే నిలిపివేసి, శాంతి చర్చలకు సిద్ధంగా ఉండాలి" అని కోరారు. మావోయిస్టులను ప్రధానవాహినిలోకి తీసుకొచ్చే దిశగా చర్చలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ,"బలగాలతో ముట్టడి చేసి, చుట్టుముట్టి కాల్పులు జరపడం సమస్యలకు పరిష్కారం కాదు. అటవీ ప్రాంతాల్లో నివసించే గిరిజనులపై కూడా ఈ దాడుల ప్రభావం పడుతోంది. మావోయిస్టులతో చర్చలు జరిపే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందడుగు వేయాలి. ఉద్యమాలను అణచివేయడం ద్వారా శాంతి సాధ్యం కాదు. ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వాలు ఆలోచించాలి" అని అన్నారు. జూన్ 17న మహాధర్నాఈ అంశంపై జూన్ 17న (మంగళవారం) ఇందిరా పార్క్, దగ్గర శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు సీపీఐ నేతలు ప్రకటించారు. ఈ ధర్నాకు రంగారెడ్డి జిల్లాలోని వందలాది కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. పోస్టర్ విడుదల చేసినవారు. ఈ గోడపత్రిక విడుదల కార్యక్రమంలో సీపీఐ నేతలు కే. రామస్వామి, టి. రామకృష్ణ, భారతరాజు, నరసింహ, నర్రా గిరి, కే. చంద్ర యాదవ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, ఇన్సాబ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ జనరల్ సెక్రటరీ గా నియమితులై మొదటి సారిగా పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వచ్చిన దుద్దిల్ల శ్రీను బాబు ని మర్యాద పూర్వక కలిసి ఘనంగా సన్మాంచిన ఎన్ ఎస్ యు ఐ, జిల్లా నాయకులు మార్క సతీష్ గౌడ్,





## అహ్మదాబాద్ మృతులకు కొవ్వొత్తులతో నివాళులు

ప్రజా గొంతుక న్యూస్,( జూన్15) సూర్యాపేట:


అహ్మదాబాద్ లోని విమాన ప్రమాదంలో 274 మంది మృతి చెందిన వారికి సంతాపాన్ని తెలియజేస్తూ సామాజిక కార్యకర్త, ప్రభుత్వ ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించి మాట్లాడారు. మృతి చెందిన వారికి ఆత్మకు శాంతి కలగాలని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఘటన జరగడం చాలా బాధాకరమని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మన్నెం యాదగిరి,గణేష్, రవీందర్, కృష్ణ, కృష్ణారెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు



## ఆపదలో తోడు.. బీఆర్ఎస్ నేతల పరామర్శ, ఆర్థిక సహాయం

లింగందన గ్రామంలో బాలమ్మ మృతి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు
షాద్ నగర్, జూన్ 15 (ప్రజా గొంతుక ప్రతినిధి):

లింగందన గ్రామానికి చెందిన బాలమ్మ (చిన్ని వరస), అనారోగ్యంతో శనివారం ఉదయం (14 జూన్ 2025) మృతి చెందింది. ఆమె బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొమిరే బీమయ్యకు సమీప బంధువు. ఈ వార్త తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు తక్షణమే మృతుల కుటుంబాన్ని పరామర్శించి తమ సానుభూతిని తెలియజేశారు. దీంతో పాటు కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తూ, షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ రూ.5,000, లింగందన బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు బండేల తిరుపతి రెడ్డి రూ.2,000 అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ "ప్రజల్లోని బాధను గుర్తించి తోడుగా నిలవడమే నిజమైన ప్రజా సేవ. పార్టీ విలువలకి అనుగుణంగా మేము స్పందించాము. బాధిత కుటుంబానికి అన్ని విధాల సహాయంగా నిలబడతాం" అని పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుబ్బ సుదర్శన్ గుప్తా, చిన్న రామస్వామి, కనుగుల భాస్కర్, కృష్ణయ్య, జంగయ్య, కానుగుల శ్రీనివాస్, నాగిల్ల అజయ్, నాగిల్ల బాలయ్య, నెల్లికంటి ఇస్తారి, నాగిల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## ఈటెలను మర్యాద పూర్వకంగా కలిసిన కృష్ణమూర్తి,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జూన్ 15,

మల్కాజ్గిరి ఎంపీ శ్రీ ఈటెల రాజేందర్ ని 111 డివిజన్ భారతీ నగర్ బిజెపి సీనియర్ నాయకులు మరియు పటాన్చెరు నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి, మరియు అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు శ్రీ కౌలె జగన్నాధం, గౌరవపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సోమాచారి, రాజేందర్ చారి, సునంద తదితరులు పాల్గొన్నారు.



## ఎం డి ఆర్ ఫౌండేషన్ చీరలు పంపిణీ,

ఫాదర్స్ డే సందర్భంగా చీరల పంపిణీ చేసిన పృథ్వీరాజ్,
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు జూన్ 15,

ఫాదర్స్ డే సందర్భంగా ఎం డి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ. నేడు ఫాదర్స్ డేను పురస్కరించుకుని, పటాన్‌చెరు మాజీ జడ్పీటీసీ మరియు లయన్స్ క్లబ్ చైర్‌పర్సన్ మాదిరి జైపాల్ ముదిరాజ్ తో కలిసి ఎం డీ ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ తమ స్వగృహంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం తండ్రుల స్ఫూర్తితో ప్రజాసేవ చేయాలన్న సంకల్పానికి ప్రతిబింబంగా నిలిచింది. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ తండ్రులు కేవలం కుటుంబానికి మాత్రమే కాదు, సమాజానికీ మార్గదర్శకులుగా నిలుస్తారు. వారి సేవా భావాన్ని గుర్తుచేసుకుంటూ, మహిళలకు చీరలు పంపిణీ చేయడం ద్వారా వారిపట్ల గౌరవాన్ని వ్యక్తపరిచాం అని తెలిపారు. అదే విధంగా, ఎండీఆర్ ఫౌండేషన్ తరఫున రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు వెల్లడించారు.





# ప్రతి పేదవాడి సొంతింటికల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు వేసి ప్రొసీడింగ్ పత్రాలతో లబ్ధిదారులు మహిళలు ఆనందం వ్యక్తం.
డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి. కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో డిసిసి అధ్యక్షులు,పరిగి శాసనసభ్యులు డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారంగా డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులుతో కలిసి నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భీంరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో ఈ ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో 7లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీసిందని హెద్దేవా చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ సంక్షేమ ఫలాలను అమలు చేస్తుందని అన్నారు. పేద వాడి కలలను నిజం చేయడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పరిగి నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేదలకు అందేలా ముందుకు సాగుతున్నదని అన్నారు. ఇళ్లు రానివారు బాధపడొద్దు. విడతలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదోడు సన్నబువ్వ తినాలనే సంకల్పంతో రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం అందిస్తున్నాదని కొనియాడారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారికి అతి తక్కువ ధరకే స్టీలు,సిమెంటు అందించే విధంగా ప్రభుత్వం కంపెనీలతో మాట్లాడుతున్నదని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినాఒక్కొక్క హామీని నెరవేరుస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆనందం,మార్కెట్ డైరెక్టర్ నాగని ఎల్లయ్య,బిసి సెల్ టౌన్ అధ్యక్షులు ఐలగారి కృష్ణయ్య,సోషల్ మీడియా కొమ్ము శ్రీనివాస్, కొడుదుటి భాను,ఇందిరమ్మ ఇళ్ల సభ్యులు,తదితరులు ఉన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాలియాలో
## మహా రక్తదాన శిబిరం ఏర్పాటు


హీరో సోనూసూద్ అనుచరులు, ప్రముఖ వ్యాపార, సామాజిక వేత్త కందగడ్ల సిద్దురెడ్డి చేతులమీదుగా సామాజిక వేత్తలకు, రక్తదాతలకు బెస్ట్ సర్వీస్ అవార్డ్స్ ప్రధానం (ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో: జూన్:15




నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియాలో పట్టణంలో సుమంగళి ఫంక్షన్ హాల్లో అమీర్ అలీ ఫౌండేషన్ అధ్యక్షులు అమీర్ అలీ ఆధ్వర్యంలో తలసేమియా, సికెల్ సెల్ అనీమియా వ్యాధి పిల్లల కోసం ఏర్పాటు చేసిన మహా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ మహా రక్తదాన శిబిరంలో దాదాపు 50 మందికిపైగా రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సీనియర్ కాంగ్రెస్ నేత కుందూరు జానారెడ్డి, ప్రముఖ వ్యాపార, సామాజిక వేత్త, సినీహీరో సోనూసూద్ అనుచరులు కందకట్ల సిద్దురెడ్డి, సినీ హీరో ఇంద్రసేనా, జనయేత్రి సంస్థ చైర్మన్,డా. మునీర్ అహ్మద్ షరీఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ రాజకీయ నేత జానారెడ్డి మాట్లాడుతూ, అమీర్ అలీ ఫౌండేషన్ చేస్తున్న పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు గమనిస్తున్నామని, వారి కార్యక్రమాలు నేటి యువతకు ఆదర్శనీయంగా ఉన్నాయన్నారు. యువత రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రముఖ వ్యాపార, సామాజిక వేత్త సిద్దురెడ్డి మాట్లాడుతూ,... అమీర్ అలీ ఫౌండేషన్ చేస్తున్న నిస్వార్థ సేవా కార్యక్రమాలు చూసి వారితో మాట్లాడి తన మద్దతు తెలుపుతూ..వారికి ఇంకా చేయూతనిచ్చి ముందుకు నడిపించేందుకు సిద్ధమయ్యాననీ, యువత ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. అలాగే అమీర్ అలీ ఒక శ్రామిక జీవిగా ఉంటూ తన సంపాదన నుండి దాదాపు 30% సంపాదనను సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయడం అనేది గొప్పవిషయమని, నేటి యువతకు అమీర్ అలీ ఆదర్శనీయుడని అన్నారు. రక్తదానానికి ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జనయేత్రి సంస్థ చైర్మన్ డా మునీర్ అహ్మద్ షరీఫ్, ....... అమీర్ అలీ వ్యవస్థాపక అధ్యక్షులు అమీర్ అలీ, ఫ్రెండ్స్, ఆయుష్మాన్ చేస్తూ భవ, మేధ ఫౌండేషన్ ప్రతినిధులతో పాటుగా వివిధ ఎన్జీవోల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి కి
## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేత నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

సిద్ధాంతవాదిగా, ప్రజానేతగా యువతకు ఆదర్శం %-% కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కిషన్ రెడ్డి
హైదరాబాద్, జూన్ 15 (ప్రజా గొంతుక):



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి జన్మదినం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రెస్ ప్రకటనలో ఆయన పేర్కొంటూ సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన కిషన్ రెడ్డి భారతీయ జనతా పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాడు. అంబర్‌పేట్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా, సికింద్రాబాద్ నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా దేశానికి సేవలందిస్తున్నాడు" అని పేర్కొన్నాడు"పార్టీ సిద్ధాంతాలకు అంకితంగా, క్రమశిక్షణతో పనిచేస్తే సాధారణ కార్యకర్తలు కూడా ఉన్నత స్థానాలకు ఎదగగలరన్న దానికి కిషన్ రెడ్డి జీవితం నిదర్శనం. అధిష్టానం ఏ బాధ్యత అప్పగించినా పట్టుదలతో పూర్తి చేస్తూ ప్రజల్లో నిత్యం ఉండే నిబద్ధత గల నాయకుడిగా గుర్తింపు పొందాడు" అని అభిప్రాయపడ్డాడు."రెండు సార్లు ఎమ్మెల్సీగా, రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశాల్లో కిషన్ రెడ్డి ప్రోత్సాహం, స్ఫూర్తి ఎంతో ఉపయోగపడింది. పార్టీ సిద్ధాంతం కోసం, ప్రజల సంక్షేమం కోసం పాటుపడే నాయకుడు. నేటి యువతకు ఆయన ఆదర్శప్రాయమైన వ్యక్తిత్వం" అని వివరించాడు."ఈ జన్మదినాన ఆయురారోగ్యాలు కలగాలని, దేశ అభివృద్ధి కోసం మరింత శక్తి సామర్థ్యాలతో ముందుకెళ్లాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు.



# మన ఆలోచన సాధన సమితి
## జెండా ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో ఒకే రోజు తెలంగాణ వ్యాప్తంగా 37 నియోజకవర్గాలలోని, 135 గ్రామాలలో జెండా ఆవిష్కరణ వేడుకలలో మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి, మరియు కొయ్యలగూడెం, గ్రామం తోపాటు చండూరు, పలివెల, గట్టుప్పల్, పుట్టపాక, నారాయణపురం,గ్రామాలలో పాల్గొన్న ఎంఏఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోద మల్లికార్జున్ గౌడ్ మరియు వ్యవస్థాపక సభ్యులు వడ్డేపల్లి దశరథ్ సాగర్ మాస్ వ్యవస్థాపకులు నర్సింగ్ రావు పిలుపుమేరకు ఒకే రోజు 135 గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీలు, నియోజకవర్గ కేంద్రాలలో, జెండాలు ఆవిష్కరించడం జరిగింది. బీసీ కులాల్లో చైతన్యం, సఖ్యత, కోసం గత నెల రోజులుగా గ్రామ బాట కార్యక్రమంని చేపడుతూ గ్రామాలలో ఉన్న బీసీలను (కులవృత్తుల చేసుకునే కులాలను) వారి మధ్య సఖ్యతను మరియు రాజకీయ చైతన్యాన్ని నింపుతూ గ్రామ బాట కార్యక్రమం కొనసాగిస్తూ ఈరోజు (జూన్ 15) ఒకే రోజు 135 గ్రామాలలో, వేడుకలగా మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీలు, నియోజకవర్గ కేంద్రాలలో, జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ యొక్క వేడుకలలో చీకురి వెంకటేష్ గౌడ్,సురేష్ గౌడ్,రఘురాం నేత, జిట్టా జనార్ధన్,జిట్టా శ్రీనివాస్ యాదవ్, మునుకుంట్ల శివకుమార్ గౌడ్, అంతటి కుమార్ గౌడ్, చెరుకు శివ గౌడ్,గోద లింగస్వామి గౌడ్,రావుల మల్లేష్,కొయ్యడ వంశీ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అమ్మ నాన్న ఇద్దరు
## మాకు మార్గదర్శులు



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఘంటసాల పెంటయ్య కుమారుడు కొడుదుటి పార్థసారథి,ముద్దుల కూతురు ప్రణిత ప్రజా గొంతుక దినపత్రికతో పితృ దినోత్సవం సందర్భంగా ఈ విదంగా మాట్లాడారు.నాన్న అనేవాడు నిరంతరం శ్రమించే ఒక శ్రమజీవి.. కుటుంబ కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేస్తూ అలుపెరుగని పోరాటం చేస్తాడు. కుటుంబ బాధ్యతలు మోస్తూ..తన జీవితంలోని సంతోషాలను కోల్పోతాడు.తన ఇష్టాలు మర్చిపోయి.తన వారి కోసం ఆలోచిస్తూ బతికేస్తాడు.తన పొట్టకట్టుకుని పిల్లల కడుపు నింపేందుకు అహోర్నిశలు కష్టపడుతుంటాడు.అయినా ఎందుకో నాన్నకి ఈ సమాజంలో అంత గుర్తింపు లేదనిపిస్తుంది.తల్లి నవమోసాలు మోసి బిడ్డకు జన్మనిస్తే,ఆ బిడ్డను జీవితాంతం తండ్రి చూసుకుంటాడు.అయినా సమాజంలో తల్లికి దక్కిన ప్రేమ.. ఎందుకో తండ్రికి లేదనిపిస్తుంటుందని అన్నారు.అమ్మ జన్మనిస్తే.. నాన్న తన జీవితాన్ని పిల్లల కొరకు ఇస్తాడు. అమ్మ కంటికి రెప్పలా చూసుకుంటే ..నాన్న మాత్రం తన పిల్లలకు ఎలాంటి కష్టాలు రాకుండా కావలి కాస్తాడు.అమ్మ కష్టం అందరికీ కనిపిస్తే.. నాన్న కష్టాన్ని గుండెల్లో దాచేసుకుంటాడు. అలుపెరగని సైనికుడై జీవన పోరాటం చేస్తాడు.తన అలసటని కూడా కనపడనీయకుండా బతుకుబండిని నడిపిస్తాడు. కుటుంబం కోసం తన జీవితాన్ని ధారబోసే తండ్రి ప్రేమ,త్యాగానికి గుర్తుగా ప్రతి యేటా పితృ దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు.ప్రతి సంవత్సరం జూన్ మూడో ఆదివారాన్ని ఫాదర్స్ డేగా ప్రతి ఒక్కరు జరుపుకోవాలని చిన్నారి చిరంజీవులుగా మేము కోరడం జరిగింది.



# ఓపెన్ పదవ ఇంటర్
## అడ్మిషన్లు ప్రారంభం.

హాలియా ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్...... గూండా కృష్ణమూర్తి

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టి వో ఎస్ ఎస్)ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్ , ఇంటర్ అడ్మిషన్ పొందేందుకు ఈ నెల 12 తేదీ నుండి అవకాశం కలదని హాలియా ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గూండా కృష్ణమూర్తి తెలిపారు.చదువు మధ్యలో ఆపేసిన వారు,ఆర్థిక ఇబ్బందులతో రెగ్యులర్ చదువు కొనసాగించలేని వారు ఓపెన్ టెన్త్ తీసుకోవడానికి అవకాశం ఉన్నదని,టెన్త్ క్లాస్ పాస్ అయిన వారు ఓపెన్ ఇంటర్ చేసుకునే అవకాశం ఉన్నదని తెలిపారు. కోర్సులు ఎంఈసి ఎంఈసి , సీఈసీ , హెచ్ఈసి ఇంగ్లీషు మీడియం మరియు తెలుగు మీడియం కలదు. ఇంటర్ ఒక సంవత్సరంలో పూర్తిచేసుకునే అవకాశం. ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్స్ పొందాలనుకునేవారు 9010750686 ఫోన్ నెంబర్కు సంప్రదించాలని కోరారు.

కావలసిన సర్టిఫికెట్లు పదవ తరగతి కొరకు

1. టి సి
2. కులం సర్టిఫికెట్
3. ఆధార్ కార్డు జిరాక్స్
4. ఫోటోలు

ఇంటర్మీడియట్ కోసం పై సర్టిఫికెట్లతో పాటు పదవ తరగతి మెమో కూడా కావాలి

# చందు కురుమ పుట్టినరోజు
## వేడుకలు అంగరంగ వైభవంగా

ప్రధాన అతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఆశీస్సులు తెలిపిన ప్రముఖ నాయకులు
రాజేంద్రనగర్, జూన్ 15(ప్రజా గొంతుక:



జంగయ్య కుమారుడు చందు కురుమ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వేడుకకు పెద్ద సంఖ్యలో యువత, అభిమానులు, మిత్రులు హాజరై చందుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, చందు ను ఆశీర్వదిస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయనతో పాటు ప్రాంతీయ సీనియర్ నాయకుడు ఆర్. గణేష్, నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, శంషాబాద్ మునిసిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, సీనియర్ నాయకులు నాగేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ మహేందర్ రెడ్డి, మధుసూదన్ కూడా హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ %-% "ఈ ప్రత్యేక దినాన్ని మరింత ప్రత్యేకంగా మార్చిన అందరికీ నా ధన్యవాదాలు. నన్ను ప్రోత్సహిస్తూ మద్దతు తెలిపిన నాయకుల ఆశీస్సులతో ముందుకు సాగుతాను" అని అన్నారు.వేదికను సందడిగా మార్చిన ఈ వేడుకలో మిత్రులు, కుటుంబ సభ్యులు, యువత సమూహంగా పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల బాలుర హాస్టల్ మెస్ నిర్వహణ కోసం ప్రముఖ క్యాటరింగ్ కంపెనీల నుండి టెండర్ల ఆహ్వానం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:15

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల బాలుర హాస్టల్ మెస్ నిర్వహణ కోసం ప్రముఖ క్యాటరింగ్ కంపెనీల నుండి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య ఒక వార్తాపత్రిక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల క్యాటరింగ్ కంపెనీలు కళాశాల నుండి తమ టెండర్ దరఖాస్తులను సేకరించాలని కోరారు.



# చల్లా లక్ష్మి కాంత్ ఆధ్వర్యంలో
## పేదఆర్యవైశ్యునికిఆర్థికసహాయం

ప్రజా గొంతుక న్యూస్, (జూన్15) సూర్యాపేట:




పట్టణానికి చెందిన పేద ఆర్య వైశ్యుడు నీలా సోమేశ్వరరావుకు గుండె జబ్బుఆపరేషన్ కు సుమారు లక్షలన్నర రూపాయలు కావలసి ఉండడంతో ఆదివారం కోదాడలో సూర్యాపేట ఆర్యవైశ్య మహాసభ నూతన ప్రమాణ స్వీకార మహోత్సవ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహా సభ కోశాధికారి చల్లా లక్ష్మి కాంత్ సహకారంతో ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి సోమ నరసయ్య 15 వేల రూపాయలు,చల్లా లక్ష్మీకాంత్ ?10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కోదాడ శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చల్లా లక్ష్మీకాంత్ మాట్లాడుతూ రైస్ మిల్లులో గుమస్తాగా పని చేయుచున్న నీలా సోమేశ్వరరావు ఆర్థికంగా పేదవాడు కావడంతో సహకారం అందించినట్లు తెలిపారు. సమాజ సేవలో ముందుండే ఆర్యవైశ్యులు ప్రమాణ స్వీకారం రోజే సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. పేద ఆర్య వైశ్యుడైన నీలా సోమేశ్వరరావు కు ఆర్యవైశ్య సోదరులందరూ తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. నీలా సోమేశ్వర రావు సెల్: 9985933535 ఫోన్ పే ద్వారా చెల్లించవచ్చు అని తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం16 జూన్ 2025

# ఓదెల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మంత్రి గడ్డం వివేక్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం





పెద్దపల్లి జిల్లాలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్న తెలంగాణ రాష్ట్ర మైనింగ్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి వస్తే స్వామివారికి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకుంటానని ఓదెల గ్రామానికి చెందిన వివేక్ వెంకటస్వామి వీర అభిమాని ఓదెల మాజీ వార్డు సభ్యులు అల్లం సతీష్ మొక్కుకోవడంతో అల్లం సతీష్ కోరిక మేరకు అంగీకరించి మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదివారం ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు మంత్రి పదవి పొందిన మొదటి సారి ఆలయానికి వచ్చిన మంత్రి వివేక్ వెంకట స్వామికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయానికి ఆహ్వానించారు ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు అర్చనలు చేయించి తీర్థ ప్రసాదాలు అందించారు, అనంతరం ఆలయ ఈవో బి సదయ్య మంత్రిని శాలువతో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. మా నాన్న వెంకటస్వామి (కాక) ఎంపిగా ఉన్నప్పటినుండి ఓదెల మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎప్పుడూ ఉండేదని అప్పటినుండి ఇప్పటివరకు మా కుటుంబానికి విడదీయలేని బంధం అని కాకా వెంకటస్వామి ఎప్పటికీ ఓదెల మండల ప్రజలకు గుర్తుండిపోయే వ్యక్తిని అదే బాటలో ప్రయాణిస్తూ వారి ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు వెళతామని అదేవిధంగా మంత్రి అయిన నేను ఎంపీగా ఉన్న తన కుమారులు వంశీకృష్ణ తో కలిసి ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఓదెల మండలం లో అనేకమంది మా అభిమానులు ఉన్నారని మీ అందరి కృషితో ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి అయ్యేవిధంగా కృషి చేస్తానని ఆలయ అభివృద్ధికి తోడ్పడుతానని ఆ స్వామివారి దయ అందరిపై ఉందని ఆ కృపతోటే ఈరోజు నాకు మంత్రి పదవి రావడం జరిగిందని నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి వీర అభిమాని అల్లం సతీష్, పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్,మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విమాన ప్రమాద మృతులకు ఘన నివాళి

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో విమాన ప్రమాదంలో మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారికి ఘన నివాళి మధిర ఏటి దగ్గర సమావేశంలో... అహ్మదాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి టేకప్ అయిన కొద్దిసేపటికే మెడికల్ కాలేజీ పై 787 డ్రిమ్మింగ్ విమానం కూలిపోయి మంటలు చెలరేగటం వల్ల సుమారు 270 మంది విమానంలో ఉన్న వారు చనిపోవడం చాలా విషాదకరమని ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని కోరారు. అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ చనిపోయిన వారికి టాటా కంపెనీ కోటి రూపాయల ప్రకటించడం హర్షనీయమని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఎక్స్రేషియా ప్రకటించాలని కోరారు..శీలం నరసింహారావు మాట్లాడుతూ ఇటువంటి పరిణామాలు జరగకుండా సాంకేతిక లోపాలను గుర్తించి భవిష్యత్తులో వీటిని నివారించాలని కోరారు ఈ కార్యక్రమంలో చెరుకూరి కృష్ణారావు, పల్లపోతుల ప్రసాద్, వెలివేల శ్రీధర్ గుర్రాల శ్రీనివాసరెడ్డి, కటకం రాంబాబు ఆదూరి అబ్రహం, వేముల ఆంజనేయులు, ఊటుకూరి భాస్కరరావు, కంచి పోగు ఆదం, కళ్యాణ పున్నయ్య, తూములూరి రాజా, లింగంపల్లి అప్పారావు, రంగశెట్టి శ్రీను, బనగండ్లపాటి మూర్తి, బజాజ్ సాంబిరెడ్డి, జంగా శ్రీనివాసరెడ్డి, కొలగాని ప్రసాద్, ఇన్ స్టైల్ రాము, చల్ల సత్యనారాయణ దాచేపల్లి మురళి దాచేపల్లి రాము కష్టాల సతీష్ ఏలూరు దుర్గాప్రసాద్, శీలం శ్రీనివాస్ రెడ్డి, ఒట్టే సైదులు సముద్రాల ఉపేందర్ కొత్తూరు నరసింహారావు వేమిరెడ్డి రవీందర్ రెడ్డి, నంబూరు మురళి, నీరుకొండ మురళి యూనియన్ బ్యాంక్ రామకృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా మధిర పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు మల్లు భట్టి విక్రమార్క కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం పదవి హోదాలో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఎన్నో సేవలు అందిస్తున్న మల్లు భట్టి విక్రమార్క ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ బాణావత్ వెంకటరమణ నాయక్, షేక్ షన్ను మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నాసిరకమైన బిటి రోడ్డు వేసి ప్రజా దానాన్ని దుర్వినియోగం చేసిన కాంట్రాక్టర్ పై పర్యవేక్షణ లేని అధికారులపై కేసు నమోదు చేయాలి...

–గట్టు మండలం, ముచ్చోనిపల్లి రిజర్వాయర్ క్రింద 5 కిలోమీటర్లు వేసిన బీటి రోడ్డు పేపర్ మందం నాశిరకంగా వేసి అవినీతికి పాల్పడ్డారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్,





జోగులాంబ గద్వాల జిల్లా, గట్టు మండలం, ముచ్చోని పల్లి రిజర్వాయర్ క్రింద ఐదు కిలోమీటర్ల మేర వేసిన బీటీ రోడ్డు నాసిరకంగా ఉందని పేపర్ మందం వేసి అవినీతికి పాల్పడ్డారని కాంట్రాక్టర్ పై, పర్యవేక్షణ లేని సంబంధిత అధికారిపై కేసులు నమోదు చేయాలనీ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ అన్నారు. ఈ గద్వాల నియోజకవర్గంలో అడుగడుగునా నాసిరకమైన బీటీ రోడ్లు నాసిరకంగా సిసి రోడ్లు వేసి ప్రజానాధ నాన్ని దుర్వినియోగం చేస్తూ అవినీతి పాల్పడుతున్న కాంట్రాక్టర్లపై అధికారులపై చర్యలు తీసుకోవాలని , నాణ్యమైన రోడ్లు వేయాలని వారు డిమాండ్ చేశారు. గద్వాల జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.రేపు ప్రజా వానిలో జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేస్తామని తెలియజేశారు.

# కల్నల్ సంతోష్ బాబు త్యాగం వెలకట్టలేనిది.

జిల్లా ఎస్పీ కె, నరసింహ ప్రజా గొంతుక న్యూస్, (జూన్15) సూర్యాపేట:






దేశ రక్షణలో కల్నల్ సంతోష్ బాబు త్యాగం వెలకట్టలేనిదని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు.ఆదివారంకల్నల్ సంతోష్ బాబు 5వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రం కోర్టు వద్ద గల సంతోష్ బాబు విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎస్పీ జిల్లా పోలీస్ శాఖ తరపున కల్నల్ సంతోష్ బాబు విగ్రహానికి పూలమాల వేసి నివాళి ఘటించి మాట్లాడుతూ ఆర్మీ జవాన్ గా చైనా బార్డర్ లోని గాల్వాన్ లోయలో విరోచితంగా పోరాడి దేశ రక్షణలో అసువులు భాషరన్నారు.వీరి త్యాగం వెలకట్టలేనిధని అన్నారు. వీరి లోటు తల్లిదండ్రులకు, భార్య పిల్లలకు చాలా బాధ కలిగిస్తుంది అయినప్పటికీ దేశ వ్యాప్తంగా కల్నల్ సంతోష్ బాబు త్యాగాన్ని గుర్తించి నివాలర్పించడం, స్మరించుకోవడం ఆ కుటుంబానికి ఓదార్పు అన్నారు. కల్నల్ సంతోష్ బాబు ను ఆదర్శంగా తీసుకుని దేశ రక్షణకు పౌరులు కృషి చేయాలని అన్నారు. యువత దేశానికి భవిష్యత్తు అని ఇలాంటి యువత నేడు చెడు వ్యసనాలకు గురై నిర్వీర్యం అవుతున్నారనీ తెలిపారు. యువత కల్నల్ త్యాగాన్ని, ధైర్యాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్నల్ సంతోష్ బాబు సతీమణి సంతోషి,తల్లి దండ్రులు బిక్కు మల్ల ఉపేందర్ మంజుల, కుటుంబ సభ్యులు,ఆర్మీ అధికారులు, ఆర్మీ జవాన్ల సంక్షేమం సంఘం, ఎన్సిసిసి విద్యార్థులు, పౌరులు, పట్టణ ప్రముఖులు సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ , మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ , జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి చల్ల లక్ష్మీకాంత్ , బ్రాహ్మణపల్లి మురలీధర్ , నరేంద్రుని విద్యాసాగర్ రావు,రాచర్ల కమలాకర్ ,మంచాల రంగయ్య,దేవరశెట్టి సత్యనారాయణ, రాచకొండ శ్రీనివాస్ ,మిట్టపల్లి రమేష్, సోమ ప్రవీణ్ కుమార్ , చల్లా లక్ష్మీప్రసాద్ , గోపారపు రాజు, మహంకాళి సోమయ్య,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## శుభకార్యానికి హాజరైన మధిర మండల కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర మండలం మర్లపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డీ వెంకటరెడ్డి మనవరాలు చిరంజీవి రాజ్విక నూతన వస్త్రాలంకరణ వేడుకకు బనిగండ్లపాడు లో హాజరై చిరంజీవిని ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు కాంగ్రెస్ నాయకులు ఆవుల కిరణ్ కుమార్ తదితరులు



## ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు యాదవ్

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలోని

మాసాది చొక్కా రావు ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్లో బేతిగల్ కోరపల్లి టీంలు ఫైనల్ కు చేరుకోగా కోరపల్లి టీం విన్నర్ విజేతగా 12016 మరియు రన్నర్ ఆఫ్ టీం గా బేతిగల్ 6016 నిలిచింది గతంలో నిర్వహించిన జమ్మికుంట టోర్నమెంట్ లో కూడా కోరపల్లి టీం విజేతగా నిలిచింది కోరపల్లిలో క్రీడాకారులు రాష్ట్రస్థాయిలలో ప్రతిభ కనబరుస్తున్నారు



## శంకరమ్మ దశదిన కర్మలో నివాళ్లు అర్పించిన కొలను హన్మంత్ రెడ్డి

ప్రజా గొంతుక  కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పర్సనల్ అసిస్టెంట్ రాజు యాదవ్ వాళ్ళ మాతృమూర్తి శంకరమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి. ఈ  కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మెయింటెనెన్స్ లేక నిరుపయోగంగా మారిన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ : బోయిని మహేష్ యాదవ్

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 15 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ రహదారిలో పాదచారుల భద్రతకు  ఏర్పాటు చేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి లోపాల సమస్యలను బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్  సందర్శించారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్  మాట్లాడుతూ సిటీలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిరుపయోగంగా మారుతున్నాయి అన్ని అన్నారు. కొన్ని ప్రాంతాల్లో లిఫ్ట్ లు, ఎస్కలేటర్లు లేకపోవటం, కొన్నింటిలో ఎస్కలేటర్లు, లిఫ్ట్ ఉన్నా.. అవి పనిచేయకపోవడం



సిగ్గుచేటు అన్ని అన్నారు. కొన్నిచోట్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు బస్టాండ్లకి దూరంగా ఉండటం, కొన్నింటిని తాగుబోతులు, భిక్షాటనలకు అడ్డాగా మార్చుకోవడంతో వాటి మీదుగా వెళ్లేందుకు జనాలు భయాందోళనకు గురవుతున్నారు. కొన్ని చోట్ల మెట్లు సరిగ్గా లేక కిందపడతామేమోనని భయంతో వెళ్లేందుకు జనం జంకుతున్నారు అన్ని అన్నారు.ప్రస్తుతం సిటీలో 20కి మించి ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు  ఉన్నప్పటికీ. ఈ ఉన్న కొన్నింటిని కూడా సరిగా మెయింటెయిన్ చైయకపోవడం చాలా బాధాకరం అన్ని అన్నారు. ఇది జీహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యమా లేక కాంట్రాక్టర్ల నిర్లక్ష్మమా అన్ని అన్నారు. కొన్ని చోట్ల ఎస్కలేటర్లు, లిఫ్ట్ ఉన్నా అవి పని చైయకపోవడంతో మెట్లు ఎక్కి దిగేందుకు జనం ఇబ్బందులు పడుతున్నారు అన్ని అన్నారు. దీంతో రోడ్డుపై వెహికల్స్ రద్దీ ఎక్కువగా ఉన్నా రిస్క్ చేసి మరీ రోడ్డు దాటే పరిస్థితి ఏర్పడింది. ఫుట్ఓవర్ బ్రిడ్జి నిర్వహణ చాలా దారుణంగా ఉంది. అలాగే ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోవడంతో ముక్కు మూసుకొని  నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది అన్ని పాదచారులు చెబుతున్నారు అన్ని అన్నారు. ఇకనైనా జీహెచ్ఎంసి అధికారులు, ప్రభుత్వం మేలుకొని ఈ యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా పనిచైయండి అన్ని లేని పక్షంలో ప్రజా ఉద్యమం తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్,నవీన్, రంజిత్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు

## విశ్వభారతి లా కాలేజీలో సీనియర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 15 (ప్రజాగొంతుక) : విశ్వభారతి లా కాలేజీలో సీనియర్ విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు ఘనంగా జరిగాయి. జూనియర్ విద్యార్థులు సీనియర్లకు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ వేడుకలో ప్రొఫెసర్ డాక్టర్ జి. రామ్ ధాన్, కాలేజీ కరెస్పాండెంట్ రవి అనంత, ప్రిన్సిపాల్ డాక్టర్ భవాని, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ వేడుకలో జూనియర్ విద్యార్థులు సీనియర్లకు జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు, పాటలు, లఘు నాటికలతో ఆహూతులను




అలరించారు. సీనియర్ విద్యార్థులు కళాశాలలో తమ అనుభవాలను పంచుకున్నారు. అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రవి అనంత మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. న్యాయవాద వృత్తిలో నిజాయితీగా పనిచేసి సమాజానికి సేవ చేయాలని సూచించారు. విద్యార్థులకు భవిష్యత్తులో మంచి జరగాలని ఆకాంక్షించారు. జూనియర్లు ఏర్పాటు చేసిన విందుతో వీడ్కోలు వేడుకలు ముగిశాయి. ఈ కార్యక్రమం సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసిందని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల ముఖాల్లో సంతోషం, విచారం ఒకేసారి కనిపించాయి. కళాశాలలో గడిపిన మధురమైన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉద్వేగ్నంగా వీడ్కోలు పలికారు. అధ్యాపకులు గురుమూర్తి, రమ్యశ్రీ, తేజ, కీర్తి, తేజశ్రీ ఈ వేడుకను విజయవంతం చేయడంలో సహాయపడ్డారు.

# ఎన్నో ఏండ్లు గడిచిన మరువని స్నేహ బంధం..

## 34 ఏళ్ల తర్వాత ఒక్కచోటికి పూర్వ విద్యార్థులు..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఆదివారం రోజున హెూటల్ తులిప్, ఎక్స్ రోడ్ చెంగిచెర్ల మేడిపల్లి హైదరాబాదు నందు బచ్చన్నపేట జెడ్పిఎస్ఎస్ 1991-92, 10 సంవత్సరాలు ఒకే దగ్గర చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు, ఎస్ ఎస్ సి, 34 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వారికి విద్యా బోధన అందించిన గురువులైన శేషత్వం ఆంజనేయులు,ఉప్పలోజు బ్రహ్మాచారి,తోట సుధీర  లను ఘనంగా పూలమలతో,శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మీరందరూ ఎంతో జ్ఞానముతో, అభివృద్ధి చెందినందుకు మాగురువులకు ఇచ్చే గురుదక్షణ అని అన్నారు.మమ్ములను గుర్తుంచుకొని ఆత్మీయ సమ్మేళనానికి పిలిచినందుకు అని ఎంతో భావోద్వేగంగా మాట్లాడుతూ పాల్గొన్న 67 మంది విద్యార్థి,విద్యార్థులకు ఆశీర్వాదాన్ని అందించారు. ఈసందర్భంగా1991- 92,%ంౖ% ఎస్ఎస్సి బ్యాచ్ వారు తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని నిర్మించిన సమయంలోని అట్టి నిర్మాణానికి స్వతంత్రంగా మేస్త్రి బాధ్యత తీసుకున్న కర్రే లక్ష్మీనారాయణ ను మిత్రులందరూ కలసి ఘనంగా సన్మానించడం జరిగింది.అలాగే సూత్రమే నాగరాజు ఉచిత థైరైడ్, హెచ్బి, షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈయొక్క కార్యక్రమానికి ఉప్పలోజు నాగాదిత్య,ఇమ్మడి భాస్కర్ రెడ్డి,గంగిశెట్టి అనురాధ,రాగిశెట్టి జయరాజు, ఆకుబత్తిని ఉమ,కొత్తపల్లి శ్రీనివాస్, రాపెల్లి వెంకటేశ్వర్లు, మంగళంపల్లి కృష్ణమూర్తి,పురాణం శ్రీనివాస్, ముత్తినేని ఈశ్వరయ్య, పోరెడ్డి భూపాల్ రెడ్డి,జిల్లా వెంకట నారాయణ తదితరులు 70 మంది పాల్గొనడం జరిగింది.